

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 440 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 22 జూలై 2025 | వెల : 4/-



# తెలంగాణ రైజింగ్‌పై ఫోకస్

TELANGANA RISING 2047

- జీవో నెంబర్ 49ను నిలుపుదల
- ఆ జీవోపై సీఎం రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం
- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ అందించేలా చర్యలు
- నిర్దేశిత సమయానికి అనుగుణంగా వీలైనంత త్వరగా ఏటీసీల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశం
- ఏటీసీల అభివృద్ధి, పురోగతిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తా
- గిగ్ వర్కర్స్‌కు చట్టబద్ధమైన గుర్తింపు

హైదరాబాద్

కొమరం భీమ్ కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రకటించిన జీవో నెంబర్ 49ను రేవంత్ ప్రభుత్వం నిలిపేసింది. జీవో నెంబర్ 49ను నిలుపుదల చేయాలని అధికారులని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి ఆదివాసి ప్రజల అనుమానాలు, ఆందోళనల నేపథ్యంలో జీవో నెంబర్ 49ను నిలుపుదల చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డినీ కలిసి మంత్రి సీతక్క, ఆదివాసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు.. తెలంగాణ రైజింగ్-2047పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందుకు అనుగుణంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ అభివృద్ధి, పురోగతిపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఏటీసీల అభివృద్ధి, పనుల్లో పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత సమయానికి అనుగుణంగా వీలైనంత త్వరగా ఏటీసీల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. ఏటీసీల అభివృద్ధి, పురోగతిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని సీఎం - మిగతా3లో



## భారత సైనికశక్తికి ప్రపంచమే సాక్షి

- దేశానికున్న బలానికి, వ్యూహాత్మక సామర్థ్యానికి ఆపరేషన్ సింధూర్ నిదర్శనం
- భారతదేశం తన ప్రయోజనాలను కాపాడుకోవడంలో, ప్రపంచ శాంతికి దోహదపడటంలో చూసిన నిబద్ధత ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రదర్శితమయ్యింది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

# అన్ని మండల కేంద్రాల్లో రేషన్‌కార్డుల పంపిణీ

- వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నతాధికారులకు సీఎం వార్నింగ్
- జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం నమోదు అయ్యింది.. ఇది తక్కువ వర్షపాతం
- అయితే గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి
- అన్ని విభాగాలను అప్రమత్తం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలి
- పోలీస్ కమిషనరేట్లల్లోని ఉన్నతాధికారులు గ్రౌండ్ స్థాయిలో ఉండాలి
- హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలి
- ప్రతి రోజూ జిల్లా కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి నివేదికను అందించాలి
- ఎరువుల ఫిర్యాదులకు సంబంధించి ప్రత్యేక డెస్క్ ఏర్పాటు
- రాష్ట్రంలో ఇప్పటివరకూ 96,95,299 రేషన్ కార్డులు ఉన్నాయి
- గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదు
- సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగింది
- జులై 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరపాలి



హైదరాబాద్

జిల్లాల పరిధిలోని ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రోజూ కలెక్టర్లు ఏ పనిచేశారో తనకు తెలియజేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వారి కార్యాచరణ రిపోర్టు రోజూ తనకు పంపించాలన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వర్షాలు, వానాకాలం పంటసాగు, సీజనల్ వ్యాధులు, రేషన్‌కార్డుల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. "రాష్ట్రంలో సరిపడినంత ఎరువులు ఉన్నాయి. - మిగతా3లో



## ఓటుబ్యాంకు రాజకీయాలే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యం

- కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశ ప్రజలను, తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు
- రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిని కలవనివ్వకపోవడం తెలంగాణ ప్రజలను అవమానపరిచినట్లే..
- బీసీలకు 42% రిజర్వేషన్ల విషయంలో కేంద్రంపై నిందలు వేయడం అన్యాయం
- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు

న్యూ ఢిల్లీ

ఓటుబ్యాంకు రాజకీయాలే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యంగా మారాయని, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశ ప్రజలను, తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు విమర్శించారు.సోమవారం ఢిల్లీ లో మీడియా సమావేశంలో - మిగతా3లో



## పార్లమెంట్ తొలిరోజునే సమావేశాల్లో తీవ్ర గందరగోళం

- ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్
- స్వాతంత్ర్యం తర్వాత ఇలాంటి ఆపరేషన్ జరుగలేదన్న కేంద్రమంత్రి జేపీ నడ్డా

## అక్కడ ఎకరా కొనాలంటే... ఇప్పుడు రెండింతలు అమ్మాలి

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే భూముల ధరలు పడిపోయాయి
- రైతులు ఎరువుల కోసం చెప్పులు క్యూలో పెట్టే దుస్థితి వచ్చింది
- కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణలో ఎకరం అమ్మితే, ఏపీలో పది ఎకరాలు కొనే పరిస్థితి వచ్చింది
- కానీ రేవంత్ పాలనలో అంతా ఉల్టా అయింది



మెదక్

తెలంగాణలో కేసీఆర్ పాలనలో ఎకరం అమ్మితే ఏపీలో పది ఎకరాలు కొనే పరిస్థితి ఉండేదని, కానీ రేవంత్ రెడ్డి పాలనలో సీన్ రివర్స్ అయిందని హరీష్ రావు విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన - మిగతా3లో



## కాంగ్రెస్‌ది 'ఎమర్జెన్సీ'.. భాజపాది సూపర్ ఎమర్జెన్సీ

- భాజపా పాలిత రాష్ట్రాల్లోని బెంగాలీ ప్రజలను వేధిస్తున్నారు
- ప్రధానంగా భాజపా పాలిత రాష్ట్రాల్లోని మహిళలు వేధింపులు ఎదుర్కొంటున్నారు.
- కేంద్రం నుంచి భాజపాను గద్దె దించేంత వరకు పోరాటం చేస్తాం
- ముఖ్యమంత్రి మమతా బెనర్జీ




## ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై విదేశీ మీడియా అసత్య ప్రచారం

- తుది నివేదిక వచ్చాకే ప్రమాద ఘటనపై మరిన్ని వివరాలు తెలుస్తాయి
- పౌర విమానయాన మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు పార్లమెంట్‌లో కీలక ప్రకటన

## జోడెద్దుల మాదిరిగా సంక్షేమం, అభివృద్ధి పరుగులు

- రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా సన్న బియ్యం కూడా పంపిణీ చేస్తున్నాం
- ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలుపెట్టాం
- 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం
- రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బీ శాఖ ద్వారా రూ.20వేల కోట్లతో పనులు చేపట్టాం





## తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ వర్షాలు

- హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం
- ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ

# భారత సైనికశక్తికి ప్రపంచమే సాక్షి

**న్యూఢిల్లీ:** 'ఆపరేషన్ సింధూర్' విజయంతో భారత సైనిక శక్తిని ప్రపంచమంతా ప్రత్యక్షంగా చూసిందని పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశానికున్న బలానికి, వ్యూహాత్మక సామర్థ్యానికి ఆపరేషన్ సింధూర్ నిదర్శనంగా నిలిచింది. భారతదేశం తన ప్రయోజనాలను కాపాడుకోవడంలో, ప్రపంచ శాంతికి దోహదపడటంలో చూసిన నిబద్ధత ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రదర్శితమయ్యిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్'లో ఉగ్రవాదుల 22 స్థావరాలు నేలమట్టం అయ్యాయి. ఈ తరహా మేడ్ ఇన్ ఇండియా సైనిక శక్తికి ప్రపంచాన్ని ఆలోచింపజేసింది. భారతదేశం తయారు చేస్తున్న మేడ్ ఇన్ ఇండియా ఆయుధాలపై ప్రపంచ ఆకర్షణ పెరుగుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ వర్షాకాల సమావేశాలు దేశానికి గర్వకారణమైన క్షణాలు ప్రధాని అభివర్ణించారు. ప్రపంచ వేదికపై భారతదేశం సాధించిన అద్భుతమైన విజయాలను మోదీ ప్రస్తావించారు. ఉభయ సభలలో మొదటి రోజు



ఎజెండాను చర్చించేందుకు కాంగ్రెస్ ఎంపీలు ఈరోజు ఉదయం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో సమావేశం కానున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో జాతీయ భద్రత, విదేశాంగ విధాన వైఫల్యంపై చర్చించేందుకు కాంగ్రెస్ ఎంపీ బి మాణికం ఠాగూర్ వాయిదా తీర్మాన నోటీసును ప్రవేశపెట్టారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు కాంగ్రెస్ ఎంపీ రణదీప్ సుర్జేవాలా సోమవారం రాజ్యసభలో రూల్ 267 కింద నోటీసు ఇచ్చారు. అత్యవసర విషయాలను చర్చించేందుకు రూల్ 267 అనుమతిస్తుంది. ప్రభుత్వం ఈ సమావేశాల్లో జీఎస్టీ, గనులు, క్రీడలు తదితర బిల్లులపై చర్చించాలని భావిస్తోంది. కొత్త ఆదాయపు పన్ను బిల్లు- 2025ను పరిశీలిస్తున్న పార్లమెంటరీ కమిటీ దీని నివేదికను సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. పార్లమెంట్ ఉభయ సభలు సజావుగా జరిగేలా కేంద్ర ప్రభుత్వం ఆదివారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభలో పాలక, ప్రతిపక్ష పార్టీలు సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. పార్లమెంట్‌లోని నియమ నిబంధనలకు అనుగుణంగా అన్ని అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తదితర ముఖ్యమైన అంశాలపై చర్చించేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

### ఆయన మీకేమైనా స్నేహితుడా..? మర్యాద ఇవ్వండి..!

# న్యాయవాదిని మందలించిన సుప్రీంకోర్టు!

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషనర్ తరపు న్యాయవాదిని సుప్రీంకోర్టు మందలించింది. ఆయన ఇంట్లో నోట్ల కట్టలు బయటపడిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇదే అంశంలో ఈ పిటిషన్ మూడోదని.. దీన్ని అత్యవసర విచారణ కోసం జాబితా చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్ ధర్మాసనం ఎదుట న్యాయవాది మాథ్యూస్ నెడుంపారా కోరారు. ఇప్పుడు కొట్టివేయమంటారా? అని ప్రశ్నించారు. పిటిషన్‌ను తగిన సమయంలోనే జాబితా చేస్తామని సీజేఐ తెలిపారు. న్యాయవాది నెడుంపారా మాట్లాడుతూ పిటిషన్‌ను కొట్టివేయడం అసాధ్యమని.. ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిందేనన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరపాలన్నారు. అయితే, హైకోర్టు న్యాయమూర్తిని వర్మ అని ఏకవచనంతో న్యాయవాది సంబోధించడంతో ధర్మాసనం సీరియస్‌గా తీసుకుంది. 'ఆయనకు మీకు స్నేహితుడా? ఆయన ఇప్పటికే జస్టిస్ వర్మే. మీరు ఆయనను అలా ఎలా సంబోంధిస్తున్నారు? కొంత మర్యాద ఇవ్వండి. మీరు ఓ న్యాయమూర్తిని అలా సూచిస్తున్నారు. అతను ఇప్పటికీ న్యాయమూర్తే' అని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. దానికి న్యాయవాది బదులిస్తూ 'ఈ గొప్పదనం ఆయనకు వర్తించదని అనుకున్నారు. పిటిషన్‌ను జాబితా చేయండి' అని పేర్కొనగా.. సీజేఐ స్పందిస్తూ 'మీరు కోర్టుకు దిశానిర్దేశం చేయొద్దు' అంటూ




సీజేఐ హెచ్చరించారు. ఇదిలా ఉండగా అంతర్గత దర్యాప్తు నకమిటీ నివేదికను సవాల్ చేస్తూ ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన విచారణ కమిటీ నివేదికను కొట్టివేయాలని జస్టిస్ వర్మ సుప్రీంకోర్టును కోరారు. కమిటీ నివేదిక తన హక్కులను ఉల్లంఘించిందని, కమిటీ రిపోర్టు ఆధారంగా తనపై అభిశంసన ప్రక్రియ ప్రారంభించాలన్న మాజీ చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా సూచనను పక్కన పెట్టాలని విజ్ఞప్తి చేశారు. వాస్తవాలను పరిశీలించకుండానే విచారణ కమిటీ తుది నిర్ణయానికి వచ్చిందని, బర్డెన్ ఆఫ్ ప్రూఫ్‌ను తనపై మోపడం తప్పని పేర్కొన్నారు. కమిటీ అభిప్రాయాలను తప్పని నిరూపించాల్సిన బాధ్యతను తప్పుగా తనపై మోపారని ఆరోపించారు. తనపై అభిశంసన ప్రక్రియ ప్రారంభించాలన్న సూచనపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు మొదలైన విషయం తెలిసిందే. ఆయనపై అభిశంసనకు మార్గం సుగమమైంది. అభిశంసనకు సంబంధించిన మోషన్‌పై సభ్యులు సంతకాలు చేశారు.

### టెక్నాలజీతో నెంబర్ వన్‌గా

# అహ్మదాబాద్ సిటీ

**గాంధీనగర్ :** గుజరాత్‌లోని అహ్మదాబాద్ దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా అవతరించింది. స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానంలో నిలిచింది. పారిశుధ్య నిర్వహణలో భాగంగా చెత్త సేకరణ, వ్యర్థాల ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆ నగరం అనేక చర్యలు తీసుకుంటోంది. వరదలను నివారించడానికి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తూ, రియల్ టైమ్ పర్యవేక్షణ చేస్తోంది. అయితే హైదరాబాద్‌ను మాత్రం వరదల సమస్య పట్టిపీడిస్తోంది. జాతిపిత మహాత్మా గాంధీ పరిశుభ్రతకు చాలా ప్రాధాన్యత ఇచ్చేవారు. పొలిటికల్ ఫ్రీడమ్ కంటే పరిశుభ్రతే ముఖ్యం అని ఆయన చెప్పారు. పారిశుద్ధ్యం లేకుండా కేవలం రాజకీయ శక్తి ఏం చేయలేదని అన్నారు. అయితే మహాత్ముని మాటలే అక్షరాలా పాటిస్తూ..దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా అవతరించింది గుజరాత్‌లోని అహ్మదాబాద్. పది లక్షల కన్నా జనాభా ఎక్కువ ఉన్న పెద్ద నాగరాల్లోకెల్లా.. క్లీనెస్ట్ సిటీగా నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్‌లు ప్రారంభమైనప్పటి నుంచి.. తన ర్యాంక్‌ను మెరుగుపరుచు కుంటూ వస్తోందీ సిటీ.పరిశుభ్రత విషయంలో మేటిగా ఉన్నా.. ఈ నగరాన్ని వరదలు వేధిస్తున్నాయి. ఇప్పుడు ఈ నగరం ఫ్లడ్ మేనేజ్‌మెంట్‌పై ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి అహ్మదాబాద్ మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? ఎలా అమలు చేస్తున్నారు? వరదల నివారణకు అహ్మదాబాద్ ఏం చేస్తోంది? చిన్న వర్షానికే రోడ్లు నదులుగా మారే హైదరాబాద్.. దాన్నుంచి ఏం నేర్చుకోవచ్చు అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 జాబితాలో టాప్‌లో నిలిచిన అహ్మదాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డు బహూకరించారు. భోపాల్, లఖ్‌నవూ.. తర్వాతి స్థానంలో ఉన్నాయి. ఇక ఇండోర్, సూరత్, నవీ ముంబై వంటి సిటీలు సూపర్ స్వచ్ఛ్ లీగ్ గ్రూప్‌లోకి వెళ్లగా.. హైదరాబాద్ ఆరో స్థానంలో నిలిచింది. కంటోన్మెంట్ బోర్డు ర్యాంకుల్లో.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు తొలి స్థానంలో నిలిచి రికార్డు క్రియేట్ చేసింది. అయితే ఈ లిస్ట్‌లో అహ్మదాబాద్‌కు మొదటి స్థానం ఊరికే రాలేదు. దాని కోసం అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చాలా శ్రమించింది. అనేక చర్యలు చిత్తశుద్ధితో అమలు చేసింది.అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిరోజు 20 లక్షల గృహాలు, 5 లక్షల కమర్షియల్ ప్రాపర్టీల నుంచి చెత్త సేకరిస్తోంది. ఇందుకోసం జీపీఎస్ ఉన్న 1,850 పైగా వాహనాలు ఉపయోగిస్తోంది. 4800 మంది రాత్రి రోడ్లు ఊడ్చే పారిశుద్ధ్య కార్మికులతో సహా మొత్తం 9000 మంది, 56 మెకానికల్ రోడ్ స్వీపింగ్ మెషీన్లు ప్రతిరోజు 1500 కిలో మీటర్ల రోడ్లను ఊడుస్తున్నాయి. నగరంలో 43,000 పాయింట్లను గుర్తించి.. టార్గెటెడ్ మెయింటేనెన్స్ చేస్తున్నారు.తెలంగాణలో ఇంతకు ముందు చేసినట్లే తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నారు. రెడ్యూస్, రీ-యూజ్, రీసైకిల్ అనే త్రీఆర్ సూత్రాల ఆధారంగా చెత్త నిర్వహణ చేస్తున్నారు. నగర సాలిడ్ వేస్ట్‌ను 100 శాతం ప్రాసెస్ చేస్తున్నారు. 'మై థైలీ' (పాత దుస్తుల నుంచి క్యారీ బ్యాగ్‌లు తయారు చేయడం) వంటి వాటిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నారు.రెగ్యులర్‌గా మెయింటెన్ చేసే పబ్లిక్ టాయిలెట్లను నగరవ్యాప్తంగా ఏర్పాటు చేశారు. 250 పైగా టాయిలెట్లను రెనోవేట్ చేశారు. మహిళల కోసం పింక్ టాయిలెట్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. చెత్త కుండీలను ఏర్పాటు చేశారు. డ్రైనేజీ, పైపులైన్ వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేశారు. వేస్ట్ టూ ఆర్ట్ అనే ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు.పిరానా డంప్‌యార్డ్‌లో పేరుకుపోయిన 12.5 మిలియన్ మెట్రిక్ టన్నుల చెత్తను మొత్తం ప్రాసెస్ చేశారు. బయోరీమిడియేషన్ పద్ధతిలో తొలగించి.. దాన్ని రెఫ్యూజ్ డెరైవ్డ్ ఫ్యూయెల్ - రీసైకిల్ చేయలేని సాలిడ్ వేస్ట్‌ను ప్రాసెస్ చేస్తే వచ్చే ఇంధనం), ఇనర్ట్ మెటీరియల్‌గా (సాధారణ పరిస్థితుల్లో ఇతర పదార్థాలతో రియాక్షన్ కానివి, మట్టిలో అంత త్వరగా కలిసిపోనివి) మార్చారు.రోజుకు 1,000 మెట్రిక్ టన్నుల చెత్తను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో ఏర్పాటు చేసిన వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్.. 15 మెగా వాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తోంది. ఇక పొడి చెత్తను నిర్వహించేందుకు 9 మెటీరియల్ రికవరీ ప్లాంట్లను మహిళను ఆపరేట్ చేస్తున్నారు.నగరంలోని గోడలపై అందమైన కళారూపాలను వేస్తున్నారు. అలాగే చారిత్రక వారసత్వ కట్టడాలు, ప్రాంతాల వద్ద, పబ్లిక్ ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు చేపడుతున్నారు.పరిశుభ్రత నిబంధనలు పాటించని వారికి జరిమానాలతో బుద్ధి చెబుతోంది అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. ఇప్పటివరకు ఫైన్ల రూపంలో రూ.12 కోట్లు వసూలు చేసిందంటేనే.. ఎంత పకడ్బందీగా నిబంధనలు అమలు చేస్తోందో తెలుసుకోవచ్చు. చెత్త నిర్వహణ సమర్థంగా చేయడానికి ఏఎంసీ టెక్నాలజీని ఉపయోగించుకుంటోంది. చెత్త కుండీలు, చెత్త సేకరించే వాహనాలకు జీపీఎస్, రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ట్యాగ్‌లు జతచేశారు. దీని ద్వారా వేస్ట్ కలెక్షన్ రూట్లు, వాహనాల కదలికలు, చెత్త నిర్వహణ సమర్థతను.. సెంట్రల్ కంట్రోల్ రూమ్‌తో పర్యవేక్షిస్తున్నారు. ఇక చెత్త సేకరణ, ట్రాన్స్‌పోర్టేషన్‌ను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో నిర్వహిస్తున్నారు. కాంట్రాక్టర్లకు సరైన సమయంలో ఏఎంసీ పేమెంట్లు చేస్తోందని తెలుస్తోంది. దానివల్ల జవాబుదారీ తనం ఉంటోందని సమాచారం. ప్రజల ఫిర్యాదులను కూడా ట్రాక్ చేసి, పరిష్కరిస్తున్నారు.స్వచ్ఛ్ సర్వే క్షణ్‌లో వరదల నిర్వహణను కూడా పరోక్షంగా పరిగణలోకి తీసుకుంటారు. అర్బన్ వాటర్, సానిటేషన్ మౌలిక వసతులు సరిగా ఉన్నాయా లేవా అని కూడా లెక్కిస్తారు. అయితే వరదలను నియంత్రించడంలో అహ్మదాబాద్ కూడా చాలా సవాళ్లు ఎదుర్కొంటోంది. నగరంలో మూడింట్లో ఒకవంతు మాత్రమే డ్రైనేజీ నెట్వర్క్ ఉంది. కానీ, హైదరాబాద్‌తో పోలిస్తే అహ్మదాబాద్ మెరుగైన చర్యలు తీసుకుంటోంది.ఆ 14 గ్రామాల్లో ఇద్దరు సర్పంచ్‌లు, రెండు రాష్ట్రాల స్కీమ్‌లు.. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య పంచాయితీ తెగేదెలా? ప్రజల కోరిక ఏంటి?వరదలను అంచనా వేయడానికి 25 ఆటోమెటిక్ రెయిన్ గేజ్‌లను అహ్మదాబాద్ మోహరించింది. 19 కంట్రోల్ రూమ్‌లు, 2500 సీసీటీవీ కెమెరాలతో రియల్‌టైమ్ పర్యవేక్షణ, ప్రతిస్పందనలను చూసుకుంటోంది. నగరవ్యాప్తంగా ఇంకుడు గుంతలను నిర్మిస్తోంది. దీనివల్ల వరద రిస్క్ తగ్గడమే కాకుండా భూగర్భ జలాలు కూడా పెరుగుతాయి. ఇక లొకేషన్ స్పెసిఫిక్ వరద నిర్వహణ మోడల్స్ అభివృద్ధి చేయడానికి ఐఐటీ గాంధీనగర్, యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది.మరోవైపు, హైదరాబాద్‌లోనూ వరద సమస్య తీవ్రంగా ఉంది. చిన్న వర్షం పడితేనే రోడ్లు జలమయం అవుతున్నాయి. గచ్చిబౌలి లాంటి ప్రాంతాల్లో కూడా రోడ్లు నదుల్లా మారాయి. నాలాలు, చెరువులు ఆక్రమణకు గురవడం, సరైన డ్రైనేజీ నిర్వహణ లేకపోవడంతో పరిస్థితి మరింత దిగజారింది. చిన్న వర్షానికే రోడ్లపై పొంగిపొర్లే డ్రైనేజీలు చూస్తే.. సిటీ డ్రైనేజీ వ్యవస్థ ఏ తీరున ఉందో చెబుతోంది. రోడ్లే కాదు, ఆఖరికి ఫ్లైఓవర్లు కూడా నదుల్ని తలపిస్తున్నాయంటే.. వరద నిర్వహణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న అర్బన్ ప్రాంతాలు పరిశుభ్రతతో పాటు వరద నిర్వహణపై కూడా శ్రద్ధ పెట్టాలి.

## పార్లమెంట్ తొలిరోజునే సమావేశాల్లో తీవ్ర గందరగోళం



**న్యూ ఢిల్లీ :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజునే సమావేశాల్లో తీవ్ర గందరగోళం నెలకొన్నది. ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాజ్యసభలో తీవ్ర గందరగోళం నెలకొంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడి అంశంపై ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టేందుకు ప్రయత్నించారు. అయితే, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, సభా నాయకుడు జేపీ నడ్డా గట్టిగానే సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాజ్యసభలో మాట్లాడుతూ పహల్గాం ఉగ్రవాద దాడి నిందితులను ఇంకా పట్టించుకోలేదన్నారు.అంశంపై అన్ని పార్టీలు ఐక్యంగా ప్రభుత్వానికి మద్దతు తెలిపాయని, దాడితో పాటు ఆ తర్వాత జరిగిన ఘటనలపై సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, దీన్ని లెఫ్టినెంట్ గవర్నర్ స్వయంగా అంగీకరించారని గుర్తు చేశారు. అదే సమయంలో చాలామంది సీనియర్ సైనిక అధికారులు సైతం అనేక విషయాలను వెల్లడించారన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో సమాచారం ఇవ్వాలన్నారు. తన మధ్యవర్తిత్వంతోనే కాల్పుల విరమణ ఒప్పందం కురిదిందని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 24 సార్లు చెప్పారని.. వేరే దేశానికి చెందిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దేశానికే అవమానకరమన్నారు. అనంతరం జేపీ నడ్డా మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ గురించి సహా ప్రతి అంశంపై చర్చించిస్తామని.. ప్రతి అంశాన్ని సభ టేబుల్‌పై ఉంచుతామన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇప్పటివరకు ప్రధాన మంత్రి నాయకత్వంలో ఆపరేషన్ సిందూర్‌లో జరిగినట్లుగా ఇలాంటి ఆపరేషన్ జరగలేదన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చ కోసం సభలో నోటీసు ఇచ్చారని.. ప్రభుత్వం చర్చిస్తుందని.. ప్రతి ప్రశ్నలకు సమాధానం ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోంది



**న్యూ ఢిల్లీ :** గత నెల అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు పార్లమెంట్‌లో కీలక ప్రకటన చేశారు. ప్రమాద ఘటనపై ప్రాథమిక నివేదిక వచ్చిందని.. దాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. తుది నివేదిక వచ్చాకే ప్రమాద ఘటనపై మరిన్ని వివరాలు తెలుస్తాయన్నారు. అయితే, ఈ ఘటనపై విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సొంత అభిప్రాయాలు చెప్పడం సరికాదన్నారు.రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. 'ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై నిబంధనల ప్రకారమే దర్యాప్తు చేపట్టాం. అంతర్జాతీయ ప్రొటోకాల్ ప్రకారమే దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనపై విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోంది. ఇప్పటికే ప్రాథమిక నివేదిక వచ్చింది. తుది నివేదికలో మరిన్ని వివరాలు తెలుస్తాయి. బ్లాక్‌బాక్స్ దెబ్బతిన్నా డేటాను రిట్రీవ్ చేశాం. బ్లాక్‌బాక్స్‌ను తొలిసారి డీకోడ్ చేయగలిగాం. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరకుండా చర్యలు తీసుకుంటున్నాం. విమానాశ్రయాల అభివృద్ధి, విస్తరణకు చర్యలు చేపట్టాం. సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. 90 శాతం వరకు పోస్టులు భర్తీ జరిగేలా చేస్తాం' అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## కాంగ్రెస్‌ది 'ఎమర్జెన్సీ'.. భాజపాది సూపర్ ఎమర్జెన్సీ



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌పై భాజపా, ఎన్నికల సంఘం కలిసి కుట్ర చేస్తున్నాయని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. ఓటర్ల జాబితా నుంచి బెంగాలీలను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. తృణమూల్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో ఆమె ప్రసంగించారు. భాజపా పాలిత రాష్ట్రాల్లోని బెంగాలీ ప్రజలను వేధిస్తున్నారని, నిర్బంధ శిబిరాల్లో ఉంచుతున్నారని ఆరోపించారు. కేంద్రం నుంచి భాజపాను గద్దె దించేంత వరకు పోరాటం చేస్తామని అన్నారు. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోని బెంగాల్ ప్రజలు ఎందుకు వేధింపులకు గురవుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా భాజపా పాలిత రాష్ట్రాల్లోని మహిళలు వేధింపులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి ఘటనలపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సి ఉంది. బెంగాల్‌లో అధికార మార్పిడి జరిగితే అభివృద్ధి ఏంటో చూపిస్తామని భాజపా నేతలు అంటున్నారు. గత 11 ఏళ్లలో దేశానికి ఆ పార్టీ చేసిందేంటి?బెంగాల్ ప్రజలను, వారి భాషను భాజపా తక్కువ చేసి చూస్తోంది. ఇది ఆగకపోతే.. మా ప్రతిఘటన దిల్లీకి వినిపిస్తుంది. బెంగాల్ భాషపై భాజపా వివక్షకు నిరసనగా జులై 27 నుంచి భాషా ఉద్యమం చేపట్టబోతున్నాం. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో మరిన్ని సీట్లు గెలవాలి. ఆ తర్వాత దిల్లీ పీఠాన్ని కదిలించేందుకు బయల్దేరి వెళ్దాం. గతంలో కాంగ్రెస్ తీసుకొచ్చిన ఎమర్జెన్సీ గురించి భాజపా తరచూ ప్రస్తావిస్తుంటుంది. కానీ, అంతకు మించి 'సూపర్ ఎమర్జెన్సీ'ని కమలం పార్టీ అమలు చేస్తోంది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ప్రస్తుతం బిహార్‌లో భాజపా వ్యతిరేక ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారు. ఇదే విధానాన్ని పశ్చిమబెంగాల్‌లోనూ చేపడతామంటే కుదరదు. కచ్చితంగా వ్యతిరేకిస్తాం. వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొడతాం. రాష్ట్రంలోకి వారిని అనుమతించే అవకాశమే లేదు" అని మమత తేల్చి చెప్పారు.

# అన్ని మండల కేంద్రాల్లో రేషన్‌కార్డుల పంపిణీ

-మొదటిపేజీ తరువాయి

ఆందోళన అవసరం లేదు. ఎరువుల దుకాణాల్లో ఎంత స్టాక్ ఉందో బయట నోటీస్ బోర్డు పెట్టాలి. రాయితీ ఎరువులను ఇతర అవసరాలకు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు వాటర్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు ఒక్కొక్కరికి రూ.కోటి కేటాయించాలి.

ఇప్పటి వరకు 7లక్షలకుపైగా కొత్త రేషన్‌కార్డులు ఇచ్చాం. ఈనెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్‌కార్డుల పంపిణీ చేయాలి. ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములు కావాలి. అన్ని మండల కేంద్రాల్లో పంపిణీ జరగాలి. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ.. ఆందోళన అవసరం లేదు" అని సీఎం అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలని వారికి సూచించారు. ఇవాళ (సోమవారం) హైదరాబాద్‌లోని సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం నమోదు అయ్యిందని.. ఇది తక్కువ వర్షపాతమని సీఎం పేర్కొన్నారు. అయితే గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అన్ని విభాగాలను అప్రమత్తం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 150 బృందాలను ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే బృందాలను పంపిస్తున్నామని చెప్పారు.

పోలీస్ కమిషనరేట్లల్లోని ఉన్నతాధికారులు గ్రౌండ్ స్థాయిలో ఉండాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాల్లో పిడుగుపాటు కారణంగా జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని వారికి వివరించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం సైతం అప్రమత్తంగా ఉండాలని హుకుం జారీ చేశారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు.

ప్రతి రోజూ జిల్లా కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి నివేదికను అందించాలని సీఎస్ రామకృష్ణారావుని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఆదేశించారు. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని.. సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్‌మెంట్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. 2.85 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేయడం ద్వారా దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. యూరియా స్టాక్‌కు సంబంధించి ప్రతీ ఎరువుల దుకాణం వద్ద స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. స్టాక్ డిటైల్స్ ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు. రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు.

ఎరువుల ఫిర్యాదులకు సంబంధించి ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను సీఎం రేవత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ 96,95,299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని.. సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందన్నారు. అంతేకాదు రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందన్నారు. జులై 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరపాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలని.. అలాగే ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# ఓటుబ్యాంకు రాజకీయాలే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి



మాట్లాడుతూరాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిని కలవనివ్వక పోవడం తెలంగాణ ప్రజలను అవమానపరిచినట్లేనని,.. బీసీలకు 42% రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంపై నిందలు వేయడం అన్యాయ మన్నారు.ఒకవైపు పార్లమెంటులో జరుగుతున్న అనేక అంశాలపై చర్చ జరుగుతుంటే.. ప్రధాన ప్రతిపక్ష నాయకుడే గాయబ్ అవుతున్న పరిస్థితి. అటువంటి వారు బిజెపి మీద విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత 19 నెలల్లో ఢిల్లీకి మొత్తం 46 సార్లు వెళ్లారు. ఆ సమయంలో రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ కీలక నేతలు ఆయనకు ఒక్కసారి కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. కాని మన ప్రధాని మోదీ గారు, కేంద్రమంత్రులు మాత్రం అపాయింట్‌మెంట్ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని అసెంబ్లీలో బిల్లు తీసుకొచ్చారు. ఈ బిల్లుకు బిజెపి సంపూర్ణ మద్దతు ఇచ్చింది.కానీ ఆర్డినెన్స్ రాకముందే, అందులో 10% ముస్లిం మైనారిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని కుట్ర చేయడం బాధాకరం. బిజెపి మతపరమైన, రాజకీయపరమైన రిజర్వేషన్లకు పూర్తిగా వ్యతిరేకంగా ఉంటుంది.బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలంటే, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. అయితే కేబినెట్ లో చర్చ చేసినప్పుడు న్యాయ సలహాలు తీసుకున్నారా లేదా అన్నది అనుమానం కలుగుతోందన్నారు..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి 50 శాతం క్యాప్ మించుతుంది.బీసీ రిజర్వేషన్ శాతం పెంచాలంటే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285 లో సవరణ చేయాల్సిన బాధ్యత ఉంటుంది.బీసీ రిజర్వేషన్ శాతం పెంచాలంటే, పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285లో సవరణ చేయాల్సిన అవసరం ఉంటుంది.ఇప్పుడు బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని చూస్తోంది. అసలు మీకు 9వ షెడ్యూల్ లో పంపించేటువంటి ప్రక్రియ మీకు తెలుసా? మీకు న్యాయసలహాదారులు చెప్పలేదా? అని ప్రశ్నించారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని చూస్తోంది. అసలు 9వ షెడ్యూల్‌లో చేర్చే ప్రక్రియ కాంగ్రెస్ పార్టీకి తెలుసా? మీ న్యాయ సలహాదారులు ఏమన్నారు?1973లో కేశవనంద భారతీ కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.. 9వ షెడ్యూల్‌లో చేర్చినా, ఆ చట్టం జ్యుడిషియల్ రివ్యూకు లోబడి ఉంటుంది.జయలలిత గారు తమిళనాడులో చేసిన రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చినా, అది ఇప్పటికీ కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఇంకా తుది నిర్ణయం రాలేదు.తమిళనాడులో జయలలిత గారు రిజర్వేషన్ల విషయంలో ప్రయత్నం చేశారు. అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు మైనారిటీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆ రిజర్వేషన్ల చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్పించారు. కానీ దానికి ఏమైంది? ఇప్పటికీ ఆ కేసు సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది. తుది తీర్పు రాలేదు.కాబట్టి 42% బీసీ రిజర్వేషన్ కోసం 9వ షెడ్యూల్‌ను చూపిస్తూ మళ్లీ మళ్లీ ప్రజలను మభ్యపెట్టడం సబబుకాదన్నారు..2006 ఎ.ఖీ. కోహ్లీ కేసులో కూడా సుప్రీంకోర్టు ఇదే పునరుద్ఘాటించింది. కేశవనంద కేసులో 9వ షెడ్యూల్‌కి సంబంధించి పేర్కొన్న అబ్జెక్షన్లు ఇంకా వర్తిస్తాయని పేర్కొంది. ఈ విషయాలు కాంగ్రెస్ ప్రభుత్వం లోని కేబినెట్‌కు, న్యాయసలహాదారులకు తెలియకపోవడం విచారకరం.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సమాజాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోంది. బీసీలను మోసం చేసినందుకు, దగా చేసినందుకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని రామచంద్ర రావు డిమాండ్ చేసారు.. కాంగ్రెస్ నాయకులు సుప్రీంకోర్టు తీర్పు తెలుసు, సెక్షన్ 285లో సవరణ అవసరం అన్నది తెలుసు.. అయినా ఎందుకు అసలు చర్చించట్లేదు? కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేయడం ద్వారా తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీకి? ఈ అంశంలో న్యాయపరమైన సమస్యలు ఉన్నాయని వారికి తెలిసే ఉంటుంది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఈ విషయంలో న్యాయపరమైన చిక్కులు ఉన్నాయని తెలిసీ కూడా, పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285 లో సవరణ చేయాల్సిన అవసరం ఉందని తెలిసీ ఈ అంశంపై కాంగ్రెస్ నాయకులు చర్చించకుండా, అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు బీసీల రిజర్వేషన్ల విషయంలో తప్పుదోవ పట్టిస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం నాటకం ఆడుతున్నారు.ఓటుబ్యాంకు రాజకీయాలే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యంగా మారాయి.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై బిల్లు తీసుకొచ్చినప్పుడు బీజేపీ మద్దతు ఇచ్చింది.ఇప్పటికైనా కేంద్రంపై నిందలు వేయకుండా, 42% రిజర్వేషన్లను తాము హామీ ఇచ్చినట్టుగానే అమలు చేయాలి.మతపరమైన రిజర్వేషన్ల విషయంలో మాత్రం బీజేపీ స్పష్టంగా వ్యతిరేకంగా ఉంటుంది.కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా ఉండటానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నాటకాలు చేస్తోందని విమర్శించారు..బీసీలకు 42% రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు 9వ షెడ్యూల్ విషయమై ఎందుకు చర్చించలేదు?మధ్యప్రదేశ్‌లో 50% పైగా రిజర్వేషన్లు అమలయ్యాయి. ఆ విధానాలను కాంగ్రెస్ అధ్యయనం చేయాలి.కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై.. ఆర్డినెన్స్‌లో ఏమి పొందుపరిచారో ప్రజలకు ఎందుకు తెలియజేయలేదు?పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285 ప్రకారం రిజర్వేషన్ల కోసం శాసనసభలో సవరణ చేయాలి. మరి ఎందుకు చేయలేదు?హైకోర్టు చివాట్లు పెట్టేంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్‌పై ఆలోచించలేదు. ఇది బాధాకరం.మా పార్టీలో ఎవరికైనా క్రమశిక్షణ లేకుంటే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. బిజెపిలో కొత్త ?పాత అనే తేడా లేదు. ఈ తేడాలన్నీ కొంతమంది కావాలనే సృష్టిస్తున్న నెరేషన్. మా పార్టీలో నాయకులు ఎవ్వరైనా పార్టీకి నష్టం చేసినా.. క్రమశిక్షణ తప్పినా వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటుంది.రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీలో ఏ చిన్న సమస్య వచ్చినా దాన్ని పరిష్కరించే కృషి చేస్తాను.నాయకులు, కార్యకర్తలకు సంబంధించిన సమస్యలు ఉన్నా జాతీయ నాయకత్వం వాటిని పరిష్కరిస్తుందని చెప్పారు..కాంగ్రెస్ ? బీఆర్ఎస్ పార్టీలు ఒకే తాను ముక్కలు. గతంలో స్టాలిన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఇద్దరూ కలిసి ఎందుకు వెళ్లారు?ఇప్పటికైనా కేంద్రంపై నిందలు వేయడాన్ని కాంగ్రెస్ పార్టీ మానుకోవాలి. తాము ఎన్నికల హామీగా ప్రకటించినట్లుగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి. ఈ విషయంలో మతపరమైన ఆధారంగా రిజర్వేషన్లకు బిజెపి స్పష్టంగా వ్యతిరేకిస్తోంది. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఢిల్లీలో నా తొలి పర్యటన ఇది.పార్టీ కేంద్ర నాయకత్వాన్ని కలిసి ఆశీర్వాదం తీసుకుంటూ, రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం వారి మార్గదర్శనం కోరుతున్నాను.ఈరోజు సునీల్ బన్సల్ గారిని, అర్వింద్ మీనన్ గారిని, నితిన్ గడ్కరీ గారిని కలిశాను. రేపు పార్లమెంటులో బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా గారిని, కేంద్ర హోం ఒ సహకార శాఖ మంత్రి అమిత్ షా ని కలవబోతున్నామని తెలిపారు.

## తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్ :** తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. పశ్చిమ మధ్య-వాయువ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, యానం మీదుగా సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవరణం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. అలాగే, తూర్పు-పశ్చిమ ద్రోణి దక్షిణ కర్నాటక నుంచి దక్షిణ ఆంధ్రప్రదేశ్ వరకు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని తెలిపింది. ఈ నెల 24 నాటికి ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వివరించింది.ఈ క్రమంలో సోమవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే సూచనలున్నాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది. బుధవారం మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అతిభారీ వర్షాలు.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, మహబూబాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. గురు, శుక్రవారాల్లో భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, ఖమ్మం జిల్లాల్లో బలమైన ఈదురుగాలతో కూడిన భారీ వర్షాలు పడేందుకు అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.


## అక్కడ ఎకరా కొనాలంటే... ఇప్పుడు రెండింతలు అమ్మాలి



-మొదటిపేజీ తరువాయి

రెండేళ్లలోనే భూముల ధరలు పడిపోయాయని, రైతులు ఎరువుల కోసం చెప్పులు క్యూలో పెట్టే దుస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో యూరియా కోసం రైతులు ఎప్పుడూ లైన్‌లో నిలబడలేదని గుర్తు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణలో ఎకరం అమ్మితే, ఏపీలో పది ఎకరాలు కొనే పరిస్థితి వచ్చిందని.. కానీ రేవంత్ పాలనలో అంతా ఉల్టా అయిందంటూ హరీష్ రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే పరిస్థితి ఇలా ఉందంటే.. రేవంత్ రెడ్డి మరో రెండేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటే పరిస్థితి ఇంకా దిగజారుతుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ పాత రోజులకు తీసుకెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ఆంధ్రలో మాటలను గుర్తు చేసిన హరీష్ రావు, ఇప్పటి పాలనపై విమర్శలు చేశారు. ప్రజ్ఞాపూర్ వేదికగా గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి వచ్చి రెండేళ్లు కూడా పూర్తి కాకుండానే తెలంగాణలో సీన్ రివర్స్ అయిందంటూ వ్యంగ్యంగా విమర్శలు చేశారు.సిద్ధిపేట నియోజకవర్గంలోని చిన్నకొండూరు మండలం గంగాపూర్ గ్రామానికి వెళ్లినప్పుడు అక్కడ ప్రజలు తమ బాధలు చెప్పుకొన్నారని, అమ్ముదామంటే కనీసం భూములు కూడా కొనడం లేదని ప్రజలు చెబుతున్నారని హరీష్ రావు అన్నారు. అప్పట్లో నలభై లక్షల రూపాయలకు భూమి అడిగితే తాము ఇవ్వలేదని, ఇప్పుడు ఇరవై లక్షలకు ఇద్దామన్నా ఎవ్వరూ రావడం లేదని తనతో చెప్పారన్నారు.ప్రస్తుతం ఇరు తెలుగు రాష్ట్రాల్లో సీన్ రివర్స్ అయిందని.. అక్కడ చంద్రబాబు, ఇక్కడ రేవంత్ రెడ్డి రావడంతో భూముల ధరలు మారిపోయాయన్నారు. ఆంధ్రలో ఎకరం అమ్మితే తెలంగాణలో రెండు ఎకరాలు వస్తుందని, రేవంత్ రెడ్డి ఇంకో రెండేళ్లు అధికారంలో ఉంటే ఇంకేమవుతుందో అని హరీష్ ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారని, ఎరువుల కోసం చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని హరీష్ రావు అన్నారు. కేసీఆర్ పాలనలో ఎప్పుడైనా యూరియా కోసం లైన్‌లో నిలబడ్డారా అని ప్రశ్నించారు. కేసీఆర్ గద్దె దిగిన తర్వాత మళ్లీ పాస్ బుక్‌లు, చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి దాపురించందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎకరాకు ఒక్క సంచీ మాత్రమే ఇస్తున్నారని, కానీ కేసీఆర్ పాలనలో ఇలాంటి పరిస్థితే లేదని హరీష్ రావు గుర్తు చేశారు.

## జోడెద్దుల మాదిరిగా సంక్షేమం, అభివృద్ధి పరుగులు



**మధిర:** ఆహార భద్రత విషయంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్లులో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అత్యంత పేదలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా సన్న బియ్యం కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. "కొత్తగా పెళ్లయిన వారు గత పదేళ్లుగా రేషన్‌కార్డులో పేరు నమోదు, కుటుంబసభ్యుల పేర్ల చేర్పులు, మార్పులు కోసం నిరీక్షించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలుపెట్టాం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఈ పథకంతో 51 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం 93 లక్షల కుటుంబాలకు అందుబాటులోకి వచ్చింది. రైతుబంధు, రైతు రుణమాఫీ అమలు చేశాం. కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు.. పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడెద్దుల మాదిరిగా పరుగులు పెడుతున్నాయి. రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బీ శాఖ ద్వారా రూ.20వేల కోట్లతో పనులు చేపట్టాం. విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నాం"అని డిప్యూటీ సీఎం భట్టి వివరించారు

## తెలంగాణ రైజింగ్‌పై ఫోకస్..

-మొదటిపేజీ తరువాయి

చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు దశల్లో 111 ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు అధికారులు. ఫేజ్-1లో 25, ఫేజ్-2లో 40, ఫేజ్-3లో 46 ఏటీసీలని అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. ఫేజ్-1, ఫేజ్-2లో ఇప్పటి వరకు 49 ఏటీసీలు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు అధికారులు. ఏటీసీలను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైతే నైపుణ్యం కలిగిన నిర్మాణ సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. జీనోమ్ వ్యాలీలో ఒక మోడల్ ఏటీసీని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి. ఫార్మా, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు అవసరమైన శిక్షణ అందించే కోర్సులు అక్కడ నిర్వహించాలని సూచించారు. అవసరమైన స్థలం కేటాయింపుతో పాటు అధునాతన సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

గిగ్ వర్కర్స్ పాలసీపై సమీక్ష

గిగ్ వర్కర్స్ పాలసీపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. గిగ్ కార్మికులకు ప్రతిపాదిత పాలసీని సమీక్షలో ముఖ్యమంత్రికి వివరించారు అధికారులు. గిగ్ వర్కర్స్‌కు చట్టబద్ధమైన గుర్తింపు అంశాన్ని పాలసీలో ప్రతిపాదించారు అధికారులు. సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించేలా ప్రతిపాదనలు చేశారు. గిగ్ కార్మికుల పాలసీపై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. గిగ్ కార్మికులకు సంబంధించిన పూర్తి డేటా ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ముఖ్యమంత్రి. సంక్షేమ నిధి ఏర్పాటు చేయడంతో పాటు గిగ్ వర్కర్లకు ప్రమాద బీమా, హెల్త్ ఇన్స్‌రెన్స్ సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు.

## స్థానిక ఎన్నికలపై హరీష్‌రావు కీలక వ్యాఖ్యలు

సిద్ధిపేట: స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలపై ఈ మధ్య సర్వే చేయిస్తే.. తెలంగాణలో మొత్తం 31 జిల్లా పరిషత్‌లు ఉంటే.. 16 నుంచి 18 స్థానాలని బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతోందని ఆ సర్వేలో తేలిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఇవాళ(సోమవారం) ప్రజ్ఞాపూర్‌లో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్‌రావు పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులకి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్ అని ఉద్ఘాటించారు. రేవంత్ ప్రభుత్వం అన్నదాతలని ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీమంత్రి హరీష్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు ఎరువులకు లైన్‌లో నిలబడ్డ దాఖలాలు లేవని.. రేవంత్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎకరానికి ఒకటే బ్యాగ్ అంటున్నారని... మళ్లీ లైన్లలో నిలబడే పరిస్థితి తీసుకువచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరూ రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మల్లన్నసాగర్‌లోకి కాళేశ్వరం నీళ్లు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో మోటార్లు కాలకపోయేవని.. ఇప్పుడు మోటార్ వెండింగ్ దుకాణాలకు గిరాకీ పెరిగిందని విమర్శించారు. ఆనాడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రాలో పది ఎకరాలు భూమి కొనవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్ పాలనలో తెలంగాణలో రెండు ఎకరాలు అమ్మితే ఆంధ్రాలో ఒక ఎకరం కొనే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు మాజీమంత్రి హరీష్‌రావు. 20 నెలల కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ పరిస్థితి ఏవిధంగా ఉందో ప్రజలకు తెలియజెప్పాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పుకొచ్చారు. ఊర్లలో చెత్త ఎత్తే పరిస్థితి కనపడటం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని.. కానీ 12 వేల ఉద్యోగాలు ఇచ్చి మోసం చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో లక్ష అరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని ఉద్ఘాటించారు. నిరుద్యోగులు ఎక్కడ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారోనని వందలాది మంది పోలీసులతో తిరుగుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 4 వేల పెన్షన్‌లు ఇస్తామని చెప్పి.. 2 లక్షల పెన్షన్ లు తీసేశారని ఫైర్ అయ్యారు. రేవంత్ ప్రభుత్వంలో కొత్త పెన్షన్ ఒక్కటి కూడా ఇవ్వలేదని... ఇరవై నెలల్లో రెండు నెలల పెన్షన్‌లు ఎగ్గొట్టారని హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

# యథేచ్ఛగా ఉల్లంఘనలు

ప్రపంచ తత్వవేత్త కారల్ మార్క్స్ 1867 క్యాపిటల్ గ్రంథంలో ఒక అంశాన్ని నొక్కి చెప్పారు. 'పెట్టుబడిదారుల, కార్మికుల మధ్య వర్గ పోరాటమంటే పని గంటల పోరాటమే' అన్నారు. ఎప్పుడో పద్దెనిమిదవ శతాబ్దకాలంలో చెప్పిన ఆయన మాటలు రెండు వందల సంవత్సరాలు దాటినా మననం చేసుకుంటున్నామంటే నేటికీ కార్మికవర్గాన్ని పెట్టుబడిదారి సమాజం ఎంతగా దోచుకుంటుందో అర్థం చేసుకోవచ్చు. దేశంలో మిత్రపక్షాల సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ కార్పొరేట్లకు మరింత ఊడిగం చేసేందుకు పావులు కదుపుతున్నది. కార్మిక చట్టాల స్థానంలో లేబర్‌కోడ్స్ తెచ్చి అమలు చేయజూస్తోంది. ఓవైపు దాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్న కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం పుండుమీద కారం చల్లింది. జూలై 5న పని గంటలు 8 నుండి 10కి పెంచుతూ జీఓ నెం.282ను విడుదల చేసింది. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో పని దినానికి అనుమతించింది. బీజేపీ విధానాలకు తాము వ్యతిరేకమని నిత్యం మాట్లాడే కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలో యాజమాన్యల లాభాల కోసం "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" పేరిట ఈ జీఓ తెచ్చింది. కార్మికుల శ్రమను దోచిపెట్టడంలో బీజేపీ, తమకు విధానపరంగా తేడా లేదని కాంగ్రెస్ నిరూపించింది. కేంద్రంలో 'బడా భారు' లేబర్ కోడ్‌లు తెస్తే రాష్ట్రంలో 'చోటా భారు' షాప్స్ యాక్ట్‌కు సవరణలు చేశారు. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో రోజుకు పది గంటల పని దినం పెంచుతూ షాప్స్‌కు మినహాయింపు ఉంటుందని జీఓలో పేర్కొన్నారు. ఈ చట్టంలోని సెక్షన్ 16, 17లకు సవరణలు చేస్తూ వ్యాపార సంస్థల్లో, కార్యాలయాల్లోని ఉద్యోగులంతా ఇక నుండి రోజుకు పది గంటలు పనిచేయాలి, వారానికి 48 గంటలు మించరాదని నిబంధన పెట్టారు. అలాంటప్పుడు ఆరు రోజులు రోజు పది గంటలకు ఎందుకు పెంచారు? సమాధానం లేదు. వారానికి అరవై గంటలు పని చేయిస్తారు. మూడు నెలల్లో 144 గంటలకు మించరాదని పేర్కొన్నారు. రోజులో ఆరు గంటలు పని చేస్తే అరగంట మాత్రమే విశ్రాంతి ఉంటుందట. కార్మికులు యంత్రాల మాదిరి పనిచేయాలి. ఓవర్ టైమ్ వేతనాలతో రోజుకు పన్నెండు గంటలు పెంచుకోడానికి వారానికి 72 గంటలకు అవకాశం కల్పించారు. కేంద్రం లేబర్ కోడ్‌లో కూడా ఇదే చెప్పింది. ఇన్ఫోసిస్, ఐటి అధిపతులు ఇదే కోరారు. పక్క రాష్ట్రంలోని ప్రపంచ బ్యాంకు ప్రియమైన ముఖ్యమంత్రి అన్ని కంపెనీల్లో, ఫ్యాక్టరీల్లో పది గంటలు పనిదినానికై నిర్ణయం తీసుకున్నారు. గతంలో యుపి, మధ్యప్రదేశ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పన్నెండు గంటల పనిదినం ప్రవేశపెట్టారు. ఇటీవల కర్నాటక, తమిళనాడులో ఇదే ప్రయత్నం చేశారు. ఇదే కోవలో రాష్ట్రంలో పనిదినం పెంచింది. తర్వాత అన్ని కంపెనీలకు వర్తించే విధంగా తీసుకువస్తారు. రాష్ట్రంలో కార్మిక శాఖ లెక్కల ప్రకారం 7,79,223 ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఈ జీఓ పరిధిలో ఉన్నాయి. ఇందులో సుమారు 24,66,360 మంది ఉపాధి పొందుతున్నారు. వీరికి షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ జీఓ నెం.116 (2007) ప్రకారం వేతనాలు నిర్ణయించారు. నేటికి కనీస వేతనం రూ.12,420లు మాత్రమే. 18 ఏండ్లు గడిచినా కనీస వేతనాలు సవరించలేదు. ప్రతి ఐదేండ్లకోసారి సవరించాలి. అందుకు ప్రభుత్వాలు సిద్ధపడలేదు. కానీ 365 రోజులు 24 గంటలు తెరిచి వ్యాపారం చేసుకోడానికి పది గంటల పాటు పని చేయించుకోడానికి ఆగమేఘాల మీద జీఓ ఇచ్చారు. ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు ఇంత కన్నా నిదర్శనం ఏముంటుంది? అధిక పనిగంటల వల్ల కార్మికులు, ఉద్యోగులు ఎంత నష్టపోతారు? వ్యాపారులు ఎంత లాభ పడతారో పరిశీలిద్దాం! ఉదా: కార్మిక శాఖ షాప్ ఎంప్లాయీస్‌కు ఇచ్చిన జీఓ 116 ప్రకారం సగటున రూ.13వేలు కనీస వేతనం ఉంది. రోజుకు పదిగంటల చొప్పున నెలకు 26 రోజులకు గాను 260 గంటలు పని చేస్తారు. 8 గంటల చొప్పున 208 గంటలే పని చేయాలి. 52 గంటలు ఓవర్‌టైమ్‌కు డబుల్ వేతనం లెక్కిస్తే చట్టం ప్రకారం మరో రూ.6,500లు ఇవ్వాలి. మొత్తం 25 లక్షల మందికి ఓవర్‌టైమ్ వేతనాలను లెక్కిస్తే నెలకు రూ.1,625 కోట్లు, ఏడాదికి రూ.19,500 కోట్లు రెండు గంటలు పని పెంచడం వల్ల కార్మికులు శ్రమదోపిడీకి గురవుతారు, యజమానులు లాభపడతారు. పెరిగిన ధరల ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కార్మిక సంఘాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం కనీస వేతనాలు పెంచకపోవడం వల్ల ఒక్క ఉద్యోగి నెలకు రూ.13వేలు ఇప్పటికే నష్టపోతున్నాడు. అవి లెక్కిస్తే 25 లక్షల మందికి ఏడాదికి మరో రూ.32,500 కోట్లు నష్టపోతున్నారు. ఇదంతా ఏడాది లెక్కనే. రాష్ట్రంలోని మొత్తం 73 షెడ్యూల్డ్ ఎంప్లారుమెంట్స్‌లో కోటి మందికి పైగా ఉన్నారు. వారందరికీ లెక్కిస్తే ఏడాదికి లక్షా 30 వేల కోట్ల రూపాయలు కార్మికులు దోపిడీకి గురవుతున్నారు. పెట్టుబడిదారి వర్గం ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి వేతనాలు పెంచనివ్వడం లేదు. ఏండ్ల తరబడి వేతన సవరణ కూడా లేదు. కార్మిక శాఖ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి మంత్రులతో కమిటీ వేసి వేతనాలు ఎలా తగ్గించాలా అని ఆలోచిస్తున్నారు. పని గంటలు పెంచడానికి మాత్రం కమిటీ వేయలేదు. చర్చ కూడా జరగలేదు. గుట్టుచప్పుడు కాకుండా జీవో జారీచేశారు. కార్మికుల శ్రమను దోచుకోవడం వల్ల పోగుపడిన పెట్టుబడి క్రమంగా గుత్త పెట్టుబడిగా మారింది. ప్రపంచీకరణ వల్ల విశ్వవ్యాప్తంగా ఫైనాన్స్ పెట్టుబడిగా విస్తరించింది. అది ఇప్పుడు దేశాల ఆర్థిక వ్యవస్థలనే అతలాకుతలం చేస్తున్నది. తన ఆటంకాలను తొలగించాలని ఒత్తిడి చేస్తున్నది. వాటిలో కీలకమైంది కార్మిక సంక్షేమ చట్టాల మార్పు లేదా రద్దు చేయడం. చారిత్రకంగా ఎన్నో పోరాటాలు, త్యాగాల వల్ల ఎనిమిది గంటల పనిదినం సాధ్యమైంది. ప్రపంచ చరిత్రలో మొదటిసారిగా 1810 రాబర్ట్ ఓవెన్‌లో 8 గంటల పనిదినం ఆలోచన రేకెత్తింది. 1817లోనే 8 గంటల పని, 8 గంటలు విశ్రాంతి, 8 గంటల వినోదం ఫార్ములా ముందుకు తెచ్చింది. ఇంగ్లాండ్‌లో కార్మికవర్గం పోరాడి 1847లో ఫ్యాక్టరీల చట్టం ద్వారా పది గంటలు చట్టబద్ధమైంది. 1866లో అంతర్జాతీయ వర్కింగ్ మెన్ అసోసియేషన్‌లో మార్క్స్ చొరవతో తీర్మానం చేసింది. 1886 అమెరికా చికాగో వీరుల త్యాగం తెలిసిందే. రష్యా విప్లవం తర్వాత ఎనిమిది గంటల పని అనేక దేశాలు సాధించుకున్నాయి. భారతదేశంలోనే 1862 హౌరా రైల్వే కార్మికుల సమ్మె 8 గంటల పని కోసం జరిగింది. 1919 ఐఎల్ఓ ఏర్పడ్డ తర్వాత అన్ని దేశాల్లో అమలు ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఐఎల్ఓ మొదటి కన్వెన్షన్‌లోనే 8 గంటల పనిదినం నిర్ణయమైంది. కానీ దీన్ని మోడీ ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నది. రాష్ట్రంలోని కాంగ్రెస్ కూడా ఐఎల్ఓ కన్వెన్షన్ తీర్మానాన్ని ధిక్కరించి పెట్టుబడిదారులకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి బానిసత్వంలోకి నెట్టివేస్తున్నది. ప్రధాని, ముఖ్యమంత్రి ఇద్దరు పెట్టుబడిదారుల కోసం ప్రపంచ పర్యటనలు చేస్తున్నారు. అక్కడి దేశాల పనిగంటలు పరిశీలించారా? అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, స్వీడన్, ఆస్ట్రేలియా, నెదర్‌ల్యాండ్స్ లాంటి దేశాల్లో ఐదు రోజుల పని, రెండు రోజుల పాటు సెలవులిస్తున్నారు. వారానికి 30 గంటల నుండి నలభై గంటలలోపే అమలు చేస్తున్నారు అవసరాలకు సరిపడే వేతనాలు నిర్ణయిస్తున్నారు.కానీ మన దేశంలో పనిగంటలు పెంచుతూ చట్టాలు చేస్తున్నారు. బహుళజాతి కంపెనీలు మన దేశంలో చవకగా లభించే శ్రమశక్తి దోచుకోడానికి వస్తున్నాయి. సంపద మూటగట్టుకొని పోతున్నాయి. అందుకు పాలకవర్గాలు విధానాలను మార్పు చేసి ఏకపక్షంగా సహకరిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర కార్మికవ్యతిరేక నిర్ణయాల్ని దేశంలో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు మాత్రమే ప్రతిఘటిస్తున్నాయి. పది కార్మిక సం ఘాలు ఒక్కటై జూలై 9న 25 కోట్ల మందితో సమ్మె చేశాయి. అయినప్పటికీ పాలక వర్గాల్లో మార్పురావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికవర్గమంతా ఒక్కతాటిపైకి రావాలి. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినం కోసం మరో చారిత్రక పోరాటానికి సిద్ధమవ్వాలి.

## జాతీయ జెండా రెపరెపలు

# జాతి గుండె లబ్ డబ్‌లే !

భారత జాతీయ జెండా రెపరెపలే 146 కోట్ల భారతీయుల గుండె లబ్ డబ్‌లు. దేశ ఔన్నత్యం, ఐక్యత, దేశ భక్తి, త్యాగం, జాతి గౌరవం, ఆకాంక్షలు, న్యాయం, సార్వభౌమాధికారం, శాంతి, సౌభాగ్యం, స్వేచ్ఛా స్వాతంత్ర్య పోరాటాలకు ఏకైక చిరునామాగా త్రివర్ణ పతాకం నిలుస్తున్నది. జాతీయ పతాకానికి వందనం చేస్తూ మనందరం మన దేశభక్తిని ప్రకటిస్తున్నాం, దేశాభివృద్ధికి బాటలు వేస్తున్నాం. మచిలీపట్నానికి చెందిన తెలుగు బిడ్డ పింగళి వెంకయ్య రూపొందించిన ప్రస్తుత త్రివర్ణ జాతీయ పతాకాన్ని 22 జూలై 1947న మన భారత రాజ్యాంగ సభ ఆమోదించడం, 15 ఆగష్టు 1947న భారత ప్రభుత్వం అధికారికంగా ఎగుర వేస్తూ అంగీకరించడం మన స్వతంత్ర భారత ఘన చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచి పోయింది. 22 జూలై 1947 రోజు మన జాతీయ పతాకాన్ని ఆమోదించడంతో ప్రతి ఏట జూలై 22న దేశవ్యాప్తంగా భారతీయులు "జాతీయ పతాక ఆమోద దినోత్సవం లేదా జాతీయ పతాక దినోత్సవం ( నేషనల్ ఫ్లాగ్ డే ఆర్ నేషనల్ ఫ్లాగ్ అడాప్షన్ డే)" రూపంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. చేనేత వస్త్రంతో మాత్రమే రూపొందించబడుతున్న మన జాతీయ జెండా 2:3 నిష్పత్తితో దీర్ఘ చతురస్రాకారంలో మూడు రంగులతో, మధ్యలో నావీ-బ్లూ రంగు అశోక చక్రం అమర్చబడి అందంగా ఉంటుంది. జాతీయ పతాకంలోని పై భాగంలో "కాషాయ రంగు", మధ్యలో "తెలుపు వర్ణం", క్రింది భాగాన "ఆకు పచ్చ రంగు" సమాన భాగాలుగా అమర్చబడి ఉంటాయి. మధ్యలో ఉన్న తెలుపు వర్ణం కేంద్రంగా నావీ-బ్లూ రంగు కలిగిన "అశోక ధర్మ చక్రం" అమర్చబడి ఉంటుంది. పై భాగాన ఉన్న కాషాయ రంగు దేశ శక్తి సామర్థ్యాలకు, త్యాగ స్ఫూర్తి, ధైర్యాలకు ప్రతీకగా నిలుస్తున్నది. మధ్యలో ఉన్న శ్వేత వర్ణం శాంతి, స్వచ్ఛత, సత్యాలను సూచిస్తున్నది. క్రింది భాగాన ఉన్న హరిత వర్ణం సమృద్ధి, హరిత సంపద, శుభ ప్రదం, సమగ్రాభివృద్ధిలను ప్రకటిస్తున్నది. మధ్య తెలుపు వర్ణం కేంద్రంగా సత్య ధర్మాలకు ప్రతీకగా అశోక ధర్మ చక్రం అమర్చబడి ఉన్నది. అశోక చక్రం ప్రగతి రథాలకు చిరునామాగా, చక్రంలోని 24 చువ్వలు స్వేచ్ఛ భారత స్ఫూర్తి, 24 గంటలు నిరంతర ప్రగతి పరుగులను ప్రకటిస్తున్నది. చక్రంలోని సారనాథ్ సింహం ధైర్య, గంభీర, న్యాయ, సుస్థిరతను సూచిస్తున్నది. 07 ఆగష్టు 1906న తొలిసారి ఆకు పచ్చ, పసుపు, ఎరుపు వర్ణాలతో కూడిన జాతీయ పతాకాన్ని అనధికారంగా కలకత్తాలో ఎగురవేశారు. 1907లో కాషాయం, పసుపు, ఆకు పచ్చ వర్ణాలతో కూడిన జెండాను బెర్లిన్ కమిటీ రూపొందించడం జరిగింది. అనంతరం అన్నీ




బిసెంట్, బాల గంగాధర తిలక్‌లతో కూడిన దేశ భక్తులు ఐదు ఎరుపు చారలు, నాలుగు ఆకు పచ్చ చారలు, ఏడు నక్షత్రాలు, ఎడమ పై భాగాన యూనియన్ జాక్ సంతకంతో కూడిన పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. 1921లో జరిగిన బెజవాడ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో తెలుగు తేజం పింగళి వెంకన్న రూపొందిందని 30 రకాల పతాక నమూనాల్లోంచి ఐదింటిని అనధికారికంగా ఎంపిక చేశారు. 1931లో వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకం, మధ్యలో "చరకా" చేర్చబడింది. దేశ స్వాతంత్ర్యానికి కొద్ది రోజుల ముందు నేటి మన జాతీయ పతాకానికి తుది రూపం ఇస్తూ త్రివర్ణ పతాకం మధ్య భాగంలో "చరకా"కు బదులుగా "అశోక ధర్మ చక్రం" చేర్చబడింది. ఈ జాతీయ జెండాను 22 జూలై 1947న భారత రాజ్యాంగ సభ అధికారికంగా ఆమోదించడం ఒక అపూర్వ ఘట్టంగా దేశ స్వాతంత్ర్య చరిత్రలో నిలిచి పోయింది. ప్రతి భారత పౌరుడు తన ఇంటి ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగుర వేసుకోవచ్చని 2002లో కోడ్ సవరణ చేయడం, 2005లో మరి కొన్ని అదనపు వాడుకలను అనుమతించడం జరిగింది. మన జాతీయ జెండాను ఉదయం ఎగుర వేసి సాయంత్రం సూర్యాస్తమయానికి ముందు వరకు ఉంచుకోవచ్చని, మతపరమైన సందర్భాల్లో వాడకూడదని, నేలకు గాని నీటికి గాని తగలకుండా చూసుకోవాలని, జాతీయ జెండా కన్న ఎత్తులో మరో జెండా ఉండకూడదనే నియమనిబంధనలు కూడా చేర్చబడినవి. జెండా ఎగుర వేసిన వెంటనే జాతీయ గీతాన్ని ఆలపించడం మనకు ఒక అలవాటుగా మారిపోయింది. భరతమాత గుండె సవ్వడిగా నిలుస్తున్న మన జెండాకు మనందరం వందనం చేస్తూ, దాని ప్రాభవ వైభవాలకు అనునిత్యం కృషి చేస్తూ, దాని ప్రతిష్టను ఇనుమడింపజేస్తూ, మన జాతీయ పతాకానికి భక్తి శ్రద్ధలతో మనసారా నమస్కరిద్దాం. మన త్రివర్ణ పతాకాన్ని మదిలో నిలుపుకొని దేశాభివృద్ధి, ఐక్యత, శాంతి సామరస్యాల స్థాపనకు కృషి చేద్దాం.

# తెలంగాణ వైతాళికుడు దాశరథి

తెలంగాణలో జన్మించిన గొప్ప వైతాళికులలో, మహాకవి దాశరథి అగ్ర శ్రేణికి చెందిన వారు. హైదరాబాద్ సంస్థాన విముక్తి మహోద్యమంలో దూకి, నిజాం నవాబు అలీఖాన్ ను ఎదిరించి, తెలంగాణ విముక్తికై కారాగార శిక్ష అనుభవించి, లక్ష్యాన్ని సాధించిన స్వాతంత్రోద్యమ కవి సింహం దాశరథి. దాశరథిగా సుపరిచితులు అయిన - దాశరథి కృష్ణమా చారి 1925 జూలై 22 నాడు, ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా, చినగూడూరు గ్రామంలో శ్రీమతి వేంకటమ్మ, శ్రీమాన్ వేంకటాచార్యులకు జన్మించారు. దాశరథి రంగాచారి దాశరథి ఆయన తమ్ముడు. చినగూడూరులో నాల్గవ తరగతినీ, ఖమ్మం ఉస్మానియా హైస్కూల్ లో మెట్రిక్యులేషన్ నూ పూర్తి చేశారు. ఖమ్మంలో చదువు కుంటున్నప్పుడే మీర్జాగాలిబ్ శృంగారాత్మక సాహిత్యాన్ని, ఇక్బాల్ విప్లవ గీతాలను అధ్యయనం చేశారు. మరోవైపు ఉపనిషత్తుల సారాన్ని ఎదనిండా నింపు కున్నారు దాశరథి. "నా గీతావళి ఎంత దూరము ప్రయాణంబౌనొ అందాక ఈ భూగోళమ్మున అగ్గి పెట్టెదను" %-% అంటూ విప్లవ చైతన్య మూర్తియై ప్రజ్వరిల్లినారు. ప్రజల బాధలకు,కారణ భూతులైన భూస్వాముల ఆటకట్టించాలనీ, రైతుల హక్కుల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులతో కలిసిపోయారు. కార్యకర్తగా, కావ్యకర్తగా ఉద్యమించారు. కోయగూడేలలో తిరిగి వాళ్లను సమైక్య పరచారు. లంబాడీలను, హరిజనులను, రైతులను, కూలీలను, వర్తకులను మేల్కొలిపి, వాళ్లను స్వాతంత్ర్యోద్యమంలో భాగస్వాములుగా చేశారు. పుంఖానుపుంఖంగా కవితలు రచించి, పీడిత ప్రజల, భావాలకు ప్రతినిధిగా తన కలాన్ని ఝుళిపించారు. తెలుగు భాషా సంస్కృతుల పునరుద్ధరణ కోసం ఆంధ్ర సారస్వత పరిషత్తు సభలలో పాల్గొని, కావ్యగానం చేసేవారు దాశరథి. ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రథమ వార్షికోత్సవ సభ 1944 లో ఓరుగల్లు కోటలో ఏర్పాటైంది. రజాకార్లు సభపై %-% వేసిన పచ్చని పందిళ్లను తగులబెట్టారు. అప్పుడు దాశరథి నిర్భయంగా- " జ్వాలలో ఆహుతి అయిపోతాం గాని, కవి సమ్మేళనం జరిపి తీరుతాం " అంటూ గళం విప్పి "ఓ పరాధీన మానవా! ఓపరాని దాస్యము విదల్చ లేని శాంతమ్ము మాని, తలుపులను ముష్టి బంధాన కలచివైచి, చొచ్చుకొని పొమ్ము స్వాతంత్ర్య సురపురమ్ము" %-% అంటూ ప్రబోధించారు. సభాధ్యక్షులైన సురవరం ప్రతాపరెడ్డి వెంటనే లేచి 'సింహగర్జన చేశావు నాయనా' అంటూ దాశరథిని మెచ్చుకొన్నారు. దేవులపల్లి రామానుజరావు దాశరథి మెడలో పుష్పహారం వేసి కౌగలించుకొన్నారు. తరువాత 'మంచిర్యాల'లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభా కవి సమ్మేళనానికి, దాశరథి అధ్యక్షత వహించి ప్రజలను ప్రబోధించారు. 1945-46 ప్రాంతంలో దాశరథికి కమ్యూనిస్ట్ లతో అభిప్రాయ భేదాలేర్పడ్డాయి. అప్పుడు దాశరథి హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడానికీ, మహోద్యమాన్ని సాగిస్తున్న ' స్టేట్ కాంగ్రెసు' లో చేరినారు. స్వామీ రామానందతీర్థ నాయకత్వంలో, జమాలాపురం కేశవరావు, కొండా వెంకటరంగారెడ్డి, మాడపాటి



హనుమంతరావు మొదలగు వారితో కలసి, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. "ఇదేమాట ఇదేమాట పదేపదే అనేస్తాను" అంటూ, "నిజాం రాజు జన్మజన్మల బూజు" అంటూ, ఉద్యమ కవితావేశ మూర్తియై, దాశరథి సత్యాగ్రహానికి తలపడ్డారు. అప్పటి దాకా పొంచి ఉన్న పోలీసులు 'గార్ల ' గ్రామంలో, దాశరథిని అరెస్టు చేసి, నిజాం ప్రభుత్వం దాశరథికి 16 నెలల కఠిన కారాగార శిక్షను విధించింది. కొన్ని నెలలు వరంగల్ జైల్లో ఉంచి, తరువాత దాశరథిని నిజామాబాద్ సెంట్రల్ జైలుకు పంపింది. నిజామాబాద్ జైల్లో దాశరథి ముఖం కడుక్కునే బొగ్గుతో జైలు గోడ మీద - "ఓ నిజాము పిశాచమా! కానరాడు నిన్ను బోలిన రాజుకు మాకెన్నడేని తీగెలను తెంపి, అగ్నిలో దింపినావు నాతెలంగాణ కోటి రత్నాల వీణ " అని రాస్తే జైలు అధికారులు తుడిచి వేయించారు. అపుడు అదే జైల్లో ఉన్న వట్టికోట ఆళ్వారు స్వామి, మళ్లీ మళ్లీ గోడ మీద రాసేవారు. జైల్లో దాశరథి స్వామి రామానంద తీర్థను దర్శించు కొన్నారు. స్వామీజీ దాశరథి సాహసాన్ని ప్రశంసించినారు. "నా తెలంగాణ తల్లి కంజాతవల్లి" - "నా తెలంగాణ కోటి అందాల జాణ" - "నా తెలంగాణ సీమ సౌందర్య సీమ"- "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" అంటూ తెలంగాణ తల్లిని వేనోళ్లా ప్రశంసించిన తెలంగాణ ముద్దు బిడ్డ దాశరథి. "తెలంగాణలోని కోటి ధీరుల గళధ్వనినె గాక ఇలా గోళమందుండెడి ఎల్లరి శబ్దాన్ని నేను నా పేరు ప్రజాకోటి నా ఊరు ప్రజావాటి" అని చాట గలగిన ప్రపంచ ప్రజాకవి దాశరథి. "అగ్నిధార" మొదలు ' నేత్రపర్వం ' దాకా ముప్పైకి పైగా, గ్రంథాలు రచించారు దాశరథి. 200 కు పైగా చలన చిత్రగీతాలు రాశారు. దాశరథిని గూర్చి అనేక విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలు జరిగాయి. ఆయన రచనలు అనేక భాషలలోనికి అనువాదిత మైనాయి. తెలుగులో గజల్ రుబాయీ ప్రక్రియలను, ప్రప్రథమంగా ప్రవేశ.పెట్టిన ప్రయోక్త దాశరథి మహాకవే. 'జాతీయోద్యమ రథసారథిగా' భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేతుల మీదుగా తామ్రపత్ర సన్మానాన్నీ, అప్పటి ఉప రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ చేతుల మీదుగా సన్మానాన్ని అందు కొన్నారు దాశరథి. 'కళాప్రపూర్ణ', 'డి.లిట్' వంటి గౌరవ పట్టాలతో వివిధ విశ్వ విద్యాలయాలు దాశరథిని సన్మానించాయి. అమెరికా తెలుగు వాళ్లు ' ఆంధ్ర కవితా సారథి' గా సన్మానించారు. ఒంగోలు ' గండపెండేరం ' తొడిగి సన్మానించింది. వరంగల్లు దాశరథికి స్వర్ణోత్సవం చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1977 లో ఆస్థానకవిగా నియమించి సన్మానించింది. అనేక దేశాలలో పర్యటించి , దాశరథి తెలుగు భాషా సాహిత్య సంస్కృతులను గూర్చి ప్రసంగించారు. దాశరథి అనారోగ్యానికి గురై 1987 నవంబరు 5 వ తేదీ ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# జీవో నెంబర్ 49 వెంటనే రద్దు చేయాలి

ఆదివాసీ సంఘ నాయకులు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,జులై 21(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 49 కూలీలకు,ఉద్యోగులకు,శ్రమజీవులకు వ్యతిరేకంగా ఉందని,వెంటనే రద్దు చేయాలని ఆదివాసీ సంఘ నాయకులు డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం కష్టపడుతున్న వారిపై భారాలు మోపుతూ ధనికులకు దేశాన్ని దోచిపెట్టడానికి కొత్త కొత్త జివో పథకాలను ప్రవేశపెడుతుందని,ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంపై దేశ ప్రజలు విరాక్తి చెందారని ఆదివాసీ సంఘ నాయకులు పేర్కొన్నారు.జీవో నెంబర్ 49ని రద్దు చేయాలని సోమవారం ఆదివాసి సంఘులు,సిపిఎం,సిపిఐ పార్టీ నాయకులు తలపెట్టిన బంధు విజయవంతంగా కొనసాగింది. ఆదిలాబాద్ మంచిర్యాల్ నిర్మల్ జిల్లాలలో కొన్ని ప్రాంతాలలో దుకాణదారులు మూసి వేయించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ...జీవో నంబర్ 49 ద్వారా ఆదివాసీ గ్రామాలు కనుమరుగవు తాయని అడవిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీలకు తీవ్రఅన్యాయం జరుగుతుందన్నారు.ప్రభుత్వం వెంటనే జీవోను రద్దుచేయాలని లేని పక్షంలో అందోళన





కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు.ఆదివాసీల అస్థిత్వాన్ని దెబ్బతీసే విధంగా,ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా ఉన్న జీవో నంబర్ 49ను తక్షణమే రద్దు చేయాలని కోరారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమజీవుల కష్టాలను గుర్తించి జీవో నెంబర్ 49 ను వెంటనే రద్దు చేయాలని,దీనిపై దేశ ప్రజలు అందరూ వ్యతిరేకంగానే ఉన్నారని వారు తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఖరిని మార్చుకొని శ్రమజీవుల కష్టసుఖాలను దృష్టిలో ఉంచుకొని జీవో నెంబర్ 49ని వెంటనే రద్దు చేయాలని,లేనియెడల దేశ మొత్తంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ఆదివాసి సంఘ నాయకులు సిపిఎం సిపిఐ నాయకులు హెచ్చరించారు.

## పద్మశాలి కుల సంస్కృతి,సంప్రదాయాలతో మగ్గంపై నేస్తూ తీసుకొచ్చిన చీర,సారెను దర్బార్ మైసమ్మ అమ్మకు సమర్పించారు





**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 21 (సూర్యరేఖ)** తెలంగాణ బోనాల పండుగను పురస్కరించుకొని కార్వాన్ పద్మశాలీలు పెద్ద ఎత్తున దర్బార్ మైసమ్మ అమ్మవారికి 50 మందికి పైగా మహిళలతో కార్వాన్ మహిళా సంఘం అధ్యక్షురాలు మంజుల కార్వాన్ సంఘం అధ్యక్షుడు ఉత్తరపల్లి కృష్ణ ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలతో బోనాలు తీసుకొని యువకుల ఆటపాటలతో పోతరాజుల వీరంగంతో ఉత్సాహంగా ముందుకు కదులుతూ దర్బార్ మైసమ్మ అమ్మవారికి మగ్గంపై నేస్తూ తీసుకొచ్చిన చీర,సారెను సమర్పించడం జరిగింది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కందగట్ల బాలమణి కుటుంబం మగ్గంపైనేస్తూ పట్టు చీరను అమ్మవారికి సమర్పించడం,సారెను పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి రఘునాథ్ కార్యవర్గ సభ్యులు జల్ద జితేందర్,ముదిగొండ నర్సింగ్ మార్కండేయ భవన్ ట్రస్ట్ అధ్యక్షులు చెన్న చంద్రయ్య బృందం సమర్పించడం జరిగింది. అనంతరం ఆలయ చైర్మన్ వారిని వేదికపైకి స్వాగతిస్తూ సన్మానించడం జరిగింది.అత్యంత వైభవంగా జరిగిన ఈ బోనాల పండుగ ఉత్సవంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ పెద్దలు మాచర్ల రామచంద్ర రావు,యువజన సంఘం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్,మహిళా అధ్యక్షురాలు గుంటక రూప,గుండేటి శ్రీధర్, విష్ణుమూర్తి,డాక్టర్ సమత,డాక్టర్ హరికృష్ణ,కాచర్ల రాజకుమార్,పేర్ల సుజాత,సుధారాణి,లతో పటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన పద్మశాలీలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకోవడం జరిగింది.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన డాక్టర్ మోహన్ నాయక్







**నిజాంపేట,జూలై21(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన బెల్ల సిద్ధరాములు ఇటీవల గుండెపోటుతో మరణించారు.అలాగే కొమ్మట శ్రీధర్ అప్పుల బాధతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు లీలా గ్రూప్ అధినేత కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మోహన్ నాయక్,సోమవారం ఇరువురి కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి రూ. 5వేల చొప్పున రూ. 10 వేలు ఆర్థిక సహాయంతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందించారు.నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న డాక్టర్ మోహన్ నాయక్,కు నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులుపంజా మహేందర్ నసీరుద్దీన్,జిట్టి మారుతి వై.వెంకటేశం లింగం గౌడ్,పట్టణ అధ్యక్షుడు బాబు మోహన్ రెడ్డి బోయిని చంద్రం సురా రాములు గరుగుల శ్రీనివాస్ సామల మహేష్ సుధాకర్,వినోద్ నాయక్ రాజునాయక్, భూమాగౌడ్ అబ్దుల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆసియా కప్‌పై నీలినీడలు..

## 800 కోట్ల ఆదాయం కోల్పోనున్న పీసీబీ..!

భారత్, పాకిస్థాన్‌ల మధ్య క్రికెట్ మ్యాచ్‌లు ఇప్పట్లో జరిగేలా లేవు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు చూస్తుంటే అదే అనిపిస్తోంది. పాక్‌తో ఆడే ప్రసక్తే లేదని టీమిండియా మాజీ ఆటగాళ్లు తేల్చి చెప్పడంతో.. వరల్డ్ ఛాంపియన్స్ ఆఫ్ లెజెండ్స్‌లో ఆదివారం ఇరుజట్లు తలపడాల్సిన మ్యాచ్ రద్దు అయింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులోనూ ఇరు దేశాల మధ్య క్రికెట్‌కు ఆస్కారమే లేదనే వార్తలు వినిపిస్తున్నాయి. దాంతో ఈ ఏడాది టీ20 ఫార్మాట్‌లో జరుగబోయే ఆసియా కప్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. టోర్నీ నిర్వహణపై అనిశ్చితి నెలకొన్న వేళ.. భారీ ఆదాయం సమకూర్చుకోవాలనుకున్న క్రికెట్ బోర్డు కి షాక్ తగిలినట్టే. ఈ ఏడాది పురుషుల ఆసియా కప్ నిర్వహణతో 8.8 బిలియన్లు అంటే రూ. 800 కోట్లు ఆర్జించాలని పీసీబీ అనుకుంది.

## నవరతన్ ఇండోరియా భగవతి అసోసియేషన్ పలారం బండికి ఘనంగా పూజలు..




**నాంపల్లి,హైద్రాబాద్,జూలై21(సూర్యరేఖ)** చుడీబజార్ లోని భగవతి అసోసియేషన్ అధ్యక్షులు కాసోజి వెంకటేష్ చారి పహిల్వాన్,కాసోజీ వీరచారి,ల ఆధ్వర్యంలో నిర్వహించిన 22వ పలారం బండి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరశురామ్ సేవా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు నవరతన్ ఇండోరియా బృందతో పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలాజీ హివరె జితేం దర్ అవస్తీ,రాజా జోహరి,శాంతు కుమార్ జీ,తదితరులు పాల్గొన్నారు.

## మహిమాన్విత మాంకాళి అమ్మవారికి ఘనంగా పూజలు..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై21(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ దుర్గానగర్ లోని జైమహంకాళి ఆలయంలోని మహిమాన్విత మాంకాళి అమ్మవారికి భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.జై మహంకాళి ఆలయ సొసైటీ సభ్యులు సురేందర్ సింగ్,అశోక్ సింగ్,అజయ్ సింగ్,పవన్ ఇండోరియా ల బృందం సేవా దృక్పథంతో భక్తులకు సేవలందించారు.ఈ సందర్భంగా సురేందర్ సింగ్ మాట్లాడుతూ...మహిమాన్విత మహంకాళి ఆలయంలోని అమ్మవారు కొలిచినవారికి కొంగు బంగారమని తెలిపారు.

## బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడి తాతయ్యను పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతి రెడ్డి



**నిజాంపేట,జూలై21(సూర్యరేఖ)**మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మావురం రాజు,తాతయ్య మావురం పెంటయ్య,గత రెండు రోజులుగా అస్వస్థతకు గురై రామాయంపేటలోని నరేన్ హాస్పిటల్ లో చేర్పించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు.ఈ క్రమంలో సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,చికిత్స పొందుతున్న మావురం పెంటయ్య,ను పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొని అన్ని రకాలుగా అండ ఉంటానని అతనికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ చింతల స్వామి సంగు స్వామి,చల్మెటి నాగరాజు,కనకరాజు,నగేష్,రాములుగౌడ్,రెడ్డిశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ శ్రీజగదాంబిక మహాకాళి అమ్మవార్లకు ప్రభు పూజారి కుటుంబ సభ్యులతో బోనాల సమర్పణ..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 21(సూర్యరేఖ)** ఆషాడ మాసబోనాల పండుగ సందర్భంగా భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కార్యదర్శి ప్రభు పూజారి కుటుంబ సభ్యులతో కలసి గోల్కొండ శ్రీజగదాంబిక మహాకాళి అమ్మవార్లకు బోనాలు సమర్పించి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకోవడం జరిగింది.

# పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్,జూలై21(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డినగర్, రాంరెడ్డినగర్,లలో బోనాల పండుగ సందర్భంగా సోమవారం పలు దేవాలయాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అమ్మవారు ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారిని కొలిస్తే అన్ని శుభాలే జరుగుతాయని పేర్కొన్నారు. ప్రత్యేక పూజలకు హాజరైన ఎమ్మెల్యేను ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 49 జీవోను వెంటనే రద్దు చేయాలి




**కాసిపేట మండలం కొండాపూర్ యాప కొమురంభీం చౌరస్తాలో నిరసన**

**బెల్లంపల్లి,జూలై21(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలంలో 49 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ నాయకుల బంద్ పాటించారు.వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకానాలను ముసివేశారు. స్థానిక కుంరం భీంచౌరస్తాలో ఆదివాసీ నాయకులు బైటయించి నిరసన తెలిపారు.లారీలు బైకులు వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారు.దేవాపూర్ ఎస్ఐ గంగారం నచ్చజెప్పడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు.ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ...ఆదివాసిలను జల్ జంగిల్ జమీన్ కు దూరం చేసే జీ.ఓ నెంబర్ 49ని రద్దు చేయాలని అన్నారు.ఈ జీఓ 49 కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని అన్నారు. జీఓ 49 తడోబా,అందేరి రిజర్వు ఫారెస్ట్ ను కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో కలుపుతూ కుమురం భీమ్ జిల్లాలోని కాగజ్ నగర్ ఆసిఫాబాద్ పరిధిలోని 339 గ్రామాలను పేర్కొంటూ తీసుకువచ్చిన జీఓ నెంబర్ 49కి కుంరంభీమ్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ నాయకులు బంద్ పిలుపిచ్చారు.పీసా చట్టం అమలు చేయకుండా జీఓను తీసుకురావడం రాజ్యాంగ వ్యతిరేకం అని ఆరోపించారు.వెంటనే ఉపాసంహరించుకోవాలని లేని యెడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చెప్పడుతామణి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆడే జంగు తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మడావి వెంకటేష్ ఆదివాసి సేన కాసిపేట మండల అధ్యక్షుడు,మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్,మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పెంద్ర హన్మంతు,తుడుం దెబ్బ మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షుడు కనకరాజు తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు,నాయక పోడు సేవా సంఘం ప్రధాన కార్యదర్శి సంద్ర భూమయ్య,తుడుం దెబ్బ అధ్యక్షుడు అనంతరావు,రాయి సెంటర్ ఉపమేడి మహిళా అధ్యక్షురాలు సేద్మకి రాధ,మడావి బీర్షాప్ రాయి సిడం రాము,వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు బన్నాల




**ఉప్పల్,జూలై21(సూర్యరేఖ)** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఐటి,మున్సిపల్ శాఖ మంత్రి,సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేటీఆర్ ని సోమవారం నందినగర్ లోని వారి నివాసంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి శాలువాతో సత్కరించిన బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్ బాణాల నారాయణరెడ్డి,బాలకృష్ణ గౌడ్,జిల్లాల ప్రవీణ్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉంది

### మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



**బెల్లంపల్లి,జూలై21 (సూర్యరేఖ)** జిల్లాకేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువు తున్న విద్యార్థినులు అస్వస్థతకు గురికావడంతో వారిని ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందిస్తున్నామనివారి ఆరోగ్యం నిలకడగా ఉందని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. విద్యార్థినులు తరుణిజ్వరంతో రేవతి టాన్సిలైటిస్తో కూడిన జ్వరంతో బాధపడుతుండగా మాతాశిశు ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఇద్దరి ఆరోగ్యం నిలకడగా ఉందని చెప్పారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత..



**నిజాంపేట,జూలై21(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన మనుబోతు మైసమ్మ,కు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో రూ.2 లక్షల50 వేల ఎల్ఓసి మంజూరు అయ్యింది.ఈ మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెల్ల లక్ష్మణ్ గౌడ్,చేతుల మీదుగా బాధితుని ఎల్ఓసిని అందజేశారు.ఎల్ఓసికి సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజు,రాములు,నరేష్,లు ఉన్నారు.

## వైన్స్ ను తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు




**నిజాంపేట,జూలై21(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని శ్రీరేణుక ఎల్లమ్మ నిజాంపేట ఎల్లమ్మ వైన్స్,లను రామాయంపేట ఎక్సైజ్ ఎస్ఐ విజయ్ సిద్ధార్థ ఆధ్వర్యంలో సోమవారం వైన్స్,లు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యం విక్రయించాలన్నారు.అలాగే నౌకరినామ రిజిస్టర్ ను పరిశీలించారు.వైన్స్ లో స్టాకు నిల్వ ఉండేలా చూసుకోవాలని వైన్స్ నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ వేణు,కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ ఆర్టీసీ కాలనీలో ఘనంగా తొట్టెల ఊరేగింపు..

**హిందూ వాహిని టీమ్ ఆధ్వర్యంలో**



**హైదరాబాద్,జూలై21(సూర్యరేఖ)** ఎల్బీనగర్ ఆర్టీసీ కాలనీలో హిందూ వాహిని టీమ్ ఆధ్వర్యంలో అమ్మవారి తొట్టెల ఊరేగింపును అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. పోతరాజులు తమ విన్యాసాలతో అలరించారు.బ్యాండ్ మేళంతో యువకులు తీన్మార్ స్టెప్పులతో బాణాసంచా కాలుస్తూ ఊరేగింపు కొనసాగించారు.పెద్ద సంఖ్యలో భక్తులు, కాలనీవాసులు యువకులు తొట్టెల ఊరేగింపులో పాల్గొన్నారు. కన్నుల పండుగ కొనసాగిన తొట్టెల ఊరేగింపు చూడముచ్చటగా కొనసాగింది.హిందూ వాహిని టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఊరేగింపులో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ పాలకవర్గానికి అధ్యక్షునిగా సంకూరి జయప్రకాష్ ఎన్నిక..



**రాజేంద్రనగర్,జులై21 (సూర్యరేఖ) :**ఇందిరాగాంధీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ పాలకవర్గానికి తనను అధ్యక్షునిగా నియమించడం సంతోషంగా ఉందని నూతన అధ్యక్షులు సంకూరి జయప్రకాష్ తెలిపారు. సోమవారం జరిగిన ఎన్నికలలో సంఘ అధ్యక్షులుగా సంకూరి జయప్రకాష్,ఉపాధ్యక్షులుగా కె.ఎల్లప్ప,కార్యదర్శిగా మల్లెల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారిగా బి.ఫణి కుమార్,పాలకవర్గ సభ్యులుగా వి.లలిత,జి. సురేఖ,వి.రమేశ్,బి.శ్రీనివాస్ గౌడ్,ఎం.ప్రభాకర్ రెడ్డి,లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బి.నాగేశ్వర రావు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సంకూరి జయప్రకాష్ మాట్లాడుతూ. తన సేవలను గుర్తించి అధ్యక్షునిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా అందరినీ సమన్వయం చేసుకొని పూర్తి చేయడం జరుగుతుందని వివరించారు.ఈ మేరకు సహకరించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# జాతీయ సదస్సు గోడ పత్రికని ఆవిష్కరించిన కళాశాల విద్య సంయుక్త సంచాలకులు ఆచార్య పి.బాల భాస్కర్



**ఉప్పల్,జూలై 21(సూర్యరేఖ)** మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా తేదీ 22వ తేదీ మంగళవారం తెలంగాణా సాహిత్య అకాడమీ సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఉప్పల్ తెలుగు శాఖ ఆధ్వర్యంలో "అక్షర శరధి దాశరథి - దాశరథి సాహిత్య సమాలోచన" అనే అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ తెలిపారు.మంగళవారం జాతీయ సదస్సుకు సంబంధించిన గోడపత్రికను కళాశాల విద్యా సంయుక్త సంచాలకులు ఆచార్య పి. బాలభాస్కర్ ఆవిష్కరించారు.సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి,గౌరవ అతిథిగా కళాశాల విద్య సంయుక్త సంచాలకులు,డా.పి.బాలభాస్కర్, విశిష్ట అతిథిగా కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ తెలుగు శాఖాధ్యక్షులు,డా.పిల్లలమర్రి రాములు,ఆత్మీయ అతిథిగా దాశరథి యాదిలో పుస్తక రచయిత,కవి,పరిశోధకులు డా.ఎం. వెంకటేశ్వర్లు(అడిషనల్ కలెక్టర్ రిటైర్డ్)తెలంగాణా భాషా చైతన్య సమితి సంపాదకులు డా.వి.జయప్రకాష్ పాల్గొంటున్నట్లు తెలిపారు. ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ విమర్శకులు,ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, ఆచార్య చింతకింది కాశీం, డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు,డా.ఎన్ రజిని పాల్గొనను న్నారు.అక్షర శరధి దాశరథి పేరున జరుగుతున్న దాశరథి సాహిత్య సమాలోచన సదస్సులకు అధ్యక్షులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డా.ఎస్ రఘు, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి డా.బాశెట్టి లత, ప్రభుత్వ సిటీ కళాశాల నయాపూల్ నుండి డా.కోయి కోటేశ్వరరావు వ్యవహరించనున్నారు. పత్రసమర్పణ చేయుచున్న ప్రముఖులలో డా.నాళేశ్వరం శంకరం (తెలంగాణా రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు) డా.వి.శంకరయ్య (తెలంగాణా రచయితల సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) డా.తిరునగరి శరత్చంద్ర (కవి,దాశరథి సినిమా గీతాలపై పరిశోధకులు,నిజాం కళాశాల) డా.అవుసుల భానుప్రకాష్(అవధాని పద్యసారస్వత పీఠం అధ్యక్షులు),రెండు తెలుగు రాష్ట్రాల వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల తెలుగు అధ్యాపకులు కవులు రచయితలు పరిశోధక విద్యార్థులు సాహిత్య అభిమానులు ఉన్నారు. ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న మొట్ట మొదటి జాతీయ సదస్సులో సాహిత్య అభిమానులందరూ పాల్గొని అక్షర శరధి దాశరథికి శతజయంతి నివాళులు అందించాలని సదస్సు సంచాలకులు జల్దా విశ్వనాథ్ కుమార్ కోరారు.

# పుట్టినరోజు పాటల సిడిని ఆవిష్కరించిన కేటీఆర్





**ఉప్పల్,జూలై21(సూర్యరేఖ)** ఈ నెల 24వ తేదీన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి రూపొందించిన పాటల సిడిని నందినగర్ లోని కేటీఆర్ నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీబండారి లక్ష్మారెడ్డితో కలిసి కేటీఆర్ చేతుల మీదుగా పాటల సిడిని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, రావుల చంద్రశేఖర్ రావు, గాయకుడు వెర్పుల మహేష్,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలలుగా మంచినీరు వృధా పోతున్న పట్టించుకోని జలమండలి అధికారులు






**మరమ్మత్తులు చేయాలని న్యూహేమనగర్ అసోసియేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి..**

**హైదరాబాద్,జూలై21(సూర్యరేఖ)** మంచినీరు సరిగ్గా రాక ప్రజలు అల్లాడిపోతుంటే జలమండలి అధికారుల నిర్లక్ష్యం మూలంగా గత మూడు నెలలుగా మంచినీరు రోడ్డు పాలవుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు.బోడుప్పల్ న్యూహేమానగర్ కాలనీ పార్క్ ముందు గల మెయిన్ వాల్ జంక్షన్ నుండి దాదాపు మూడునెలల నుండి త్రాగు నీరు వృధాగా పోతున్నదని కాలనీ అధ్యక్షులు కటకం రాజేష్ జలమండలి మేనేజర్ మమతకు ఫిర్యాదు చేసిన స్పందించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జలమండలి మేనేజర్ మమతా కు మే నెల28వ తేదీ,జూన్ 9, 30వ తేదీలలో తిరిగి సోమవారం మెసేజ్,లు పెట్టిన అందించకపోవడం పట్ల కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచినీరు లీకేజీల పట్ల జలమండలి ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొంటున్నప్పటికిని బోడుప్పల్ లో జలమండలి అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. జలమండలి అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని మంచినీటి లీకేజీని అరికట్టి నీరు వృధా పోకుండా చూడాలని కాలనీ సభ్యులు చంద్రమౌళి యోగ డాక్టర్ రాజు గిరీ వీరన్న చారి,మోహన్ రావు రమారాజిరెడ్డి అప్పారావు కనక లక్ష్మీ రత్నయ్య శ్రీనివాస రెడ్డి సమ్మిరెడ్డి రఘురామ్ నాగరాజు తదితరులు జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కు ఘన సత్కహారం..

**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 21(సూర్యరేఖ)** ఆషాఢ మాస బోనాల పర్వదిన ఉత్సవాలను పురస్కరించుకుని కార్వాన్ రాంసింగ్ పురా గణేష్ ఘట్ ప్రాంతంలో ఆకాష్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదికపై మర్యాదపూర్వకంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ను ఆహ్వానించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ,తదితరులు పాల్గొన్నారు.



## మల్లికార్జున్ ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ



**కామారెడ్డి,జూలై21(సూర్య రేఖ) :** ఆలిండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఖర్గే కలకాలం ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఇంకొన్నేళ్లు దేశానికి ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నారన్నారు.అదేవిధంగా భారత ప్రజల పట్ల మీ నాయకత్వం,నిబద్ధత,అంకితభావం ఎల్లప్పుడూ మా అందరికీ స్ఫూర్తినిస్తాయఅని షబ్బీర్ అలీ అన్నారు.

## డీ హైడ్రేషన్ తో యువ జవాన్ మృతి




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాబ్యూరో జులై 21(సూర్య రేఖ)** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని వర్త మన్నూర్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ నలువల ఆకాష్ మృతి చెందాడు. అస్సాం రైఫిల్స్ రెజిమెంట్లో శిక్షణ పొందుతున్న ఆకాష్,శారీరక సాధనలో భాగంగా నిర్వహించిన 20 కిలోమీటర్ల పరుగులో డీ హైడ్రేషన్ కు గురయ్యాడు. వెంటనే అతన్ని మిలటరీ ఆస్పత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ మరణించాడని ఆర్మీ అధికారులు సమాచారం ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కేవలం ఆరు నెలల క్రితమే ఆకాష్ అస్సాం రైఫిల్స్లో జవాన్గా ఎంపికై శిక్షణ తీసుకుంటుండగా ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన యువ జవాన్ ఆకస్మిక మరణం విన్న గ్రామస్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు.ఆకాష్ మరణ వార్తతో వర్త మన్నూర్ గ్రామం విషాధచాయలు అములుకున్నాయి.

## హైదరాబాద్‌లో జంట జలాశయాలకు జలకళ..



**రాజేంద్రనగర్,జూలై21(సూర్యరేఖ)** వర్షాల కారణంగా భాగ్యనగరంలోని జంట జలాశయాలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువన కురుస్తున్న వానల కారణంగా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లకు వరద ప్రవాహం పెరిగింది.ఈ నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తమై వరద ఉధృతిని పరిశీలిస్తున్నారు.సోమవారం వరకు ఉస్మాన్‌సాగర్‌లో పూర్తిస్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా,ప్రస్తుత నీటిమట్టం 1782.80, హిమాయత్‌సాగర్‌లో పూర్తిస్థాయి నీటి మట్టం 1763.50, ప్రస్తుత నీటిమట్టం 1759.15 అడుగులు ఉన్నాయి.

## బోనమెత్తిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు



**కామారెడ్డి,జూలై21(సూర్య రేఖ)**కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ లు నల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి బోనం సమర్పించారు.ఆషాఢ మాసం బోనాల జాతరలో భాగంగా అమ్మవారికి బోనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముటాగోపాల్ తనయుడు జయసింహ పాల్గొన్నారు.

# ఎస్‌బీఐ కృషి దర్శన్,ఇతర కార్పొరేట్ సామాజిక బాధ్యతా కార్యక్రమాలు





భారత వరి పరిశోధన సంస్థలో ఘనంగా ప్రారంభం..

**రాజేంద్రనగర్,జులై21(సూర్యరేఖ)**భారత వరి పరిశోధన సంస్థ,ఎస్‌బీఐ ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో సంయుక్తంగా,తెలంగాణాలో సుస్థిర వరి ఉత్పత్తికి నేరుగా విత్తేవరిసాగు ప్రాజెక్టును ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఎస్బీఐ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి ఖమ్మం,నల్గొండ జిల్లాలలో తక్కువ ఖర్చు,తక్కువ నీటితో సాగు చేసే నేరుగా విత్తే వరి సాగు పద్ధతిని ప్రోత్సహించి,రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా నిర్వాహాకులు తెలిపారు.ఇందులో భాగంగా రైతులకు నేరుగా విత్తే వరి సాగుపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం కోసం ఎస్బీఐ కిసాన్ సారథి,ఎస్‌బీఐ కృషి దర్శన్ అనే రెండు వాహనాలను కూడా ప్రారంభించారు.కిసాన్ సారథి వాహనం రైతులకు భారత వరి పరిశోధన సంస్థ,కృషి విజ్ఞాన కేంద్రాల్లో నేరుగా విత్తే వరి సాగుకు సంబందించి నిర్వహించే శిక్షణలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు.కృషి దర్శన్ వాహనం ప్రత్యేకంగా





ఆడియో–విజువల్ సహాయాలు మట్టి పరీక్ష కిట్లు,శిక్షకులతో గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు వినియోగించను న్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా భారత వరి పరిశోధన సంస్థ క్యాంపస్‌లో ఆటోమేటెడ్ వెదర్ సెన్సార్‌లతో కూడిన రెయిన్ అవుట్ షెల్టర్‌ను కూడా ఏర్పాటు చేశారు.ఇది నేరుగా విత్తే వరిపై శిక్షణ,సేద్య విభాగ శాస్త్రం పాథాలజీ,సాయిల్ సైన్స్ వంటి రంగాలలో పరిశోధనలకు ఉపయోప డనుందని వివరించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మొత్తం 500 మంది రైతులకు క్షేత్ర స్థాయిలో మద్దతుతో పాటు విత్తనాలు,తెగుళ్ల నివారణ ఐఓటీ ఆధారిత నీటి యాజమాన్య సెన్సార్ల ద్వారా సాగు పర్యవేక్షణ వంటి సాంకేతికత అందించను న్నారు.ఈ ప్రజెక్టులో భాగంగా పైన తెలిపిన రెండు ఉమ్మడి జిల్లాలలోని వివిధ గ్రామాల్లో సుమారు 10 వేల మంది రైతులకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ పద్ధతిని విస్తృతంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు,డాక్టర్ ఎం.యాకాద్రి,అటారీ డాక్టర్ షైక్,ఎన్.మీరా ఎస్‌బీఐ–నేరుగా విత్తే వరి ప్రాజెక్ట్ ముఖ్య పర్యవేక్షకుడు డాక్టర్ ఆర్.మహేందర్ కుమార్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎంబిబి ప్రసాద్ బాబు ఇతర శాస్త్రవేత్తలు వ్యవసాయ విభాగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.అంతేకాకుండా ఖమ్మం నల్గొండ జిల్లాల నుంచి ఈ కార్యక్రమానికి హాజరైన ప్రగతిశీల రైతులు డైరెక్ట్ సీడెడ్ రైస్ పద్ధతిపై తమ అనుభవాలను,అభిప్రాయాలను పంచుకున్నారు.

# భక్తుల కోలాహలం... సందడిగా తొట్టెల ఊరేగింపు







**ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు..**

**రాజేంద్రనగర్,జులై21(సూర్యరేఖ)** శివ సత్తుల పూనకాలు,పోతరాజుల విన్యాసాలు,డప్పుల దరువుల నడుమ ఘటాల ఊరేగింపుతో రెండు రోజుల పాటు ఆషాడ మాసం అమ్మవారి బోనాల జాతరను భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి ప్రేమావతిపేట్ లోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజల అనంతరం విచిత్ర వేషధారణలతో పోతురాజులు విన్యాసాలు,యువకులు కేరింతల మధ్య తొట్టెల ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది.ఆది సోమవారం రెండు రోజుల పాటు బోనాల పండుగ ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి.అమ్మవారికి భక్తులు ప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...అమ్మవారి చల్లని దీవెనతో వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని. పిల్లాపాప అందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోల్కొండ రాజుకుమార్,ఎడ్లకాడి సూర్యం గోల్కొండ రత్నం,గోల్కొండ ఉపేందర్,ఎడ్లకాడి చంద్రశేఖర్, లేవి రాజ్,ఎడ్లకాడి సుభాష్,బిఆర్ సుమన్,కవ్వ గూడెం గౌతమ్,జనార్దన్,కాసారం మహేష్ గోల్కొండ నాని,మంగలారం బాబురావు కోడూరి రాజు,నడికూడ యాదయ్య,నర్సింగ్ రావు సూర్య అంకిత్ అనిరుధ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక స్ట్రీట్ ఫైట్ ఉండదని..స్టైట్ ఫైట్ మాత్రమే ఉంటుంది,మీరేమైనా వీధి రౌడీలా.?

**మీరేమైనా తోపా,నాయకుల,కార్యకర్తల అభిప్రాయాలు అవాసరం లేదా.?**

**బీజేపీ కేంద్ర నాయకత్వం చొరవ చూపి కార్యకర్తల్లో మనోధర్యం నింపాలి..**

**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 21(సూర్యరేఖ)** తెలంగాణ భారతీయ జనతా పార్టీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.బండి సంజయ్ ఈటల మధ్య పోరు తెర మీదకు వచ్చి డైలాగ్ వార్ నడుస్తున్నది.బండి సంజయ్ హుజూరాబాద్ కేంద్రంగా చేసిన వ్యాఖ్యలకు ఈటల కూడా గట్టిగానే కౌంటర్ ఇచ్చారు.ఇక స్ట్రీట్ ఫైట్ ఉండదు స్టైట్ ఫైట్ మాత్రమే ఉంటుందని అనడం ఎంతవరకు సమంజసమని నాయకులూ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇద్దరు ముఖ్య నేతల మధ్య వివాదం తాజాగా కొత్త మలుపు తిరిగి నేతలు బండి సంజయ్,ఈటల రాజేందర్ మధ్య వివాదాలు మరో సారి బయట పడ్డాయి.ఇక నుంచి అక్కడ స్టైట్ ఫైట్ మాత్రం ఉండదని అనడంతో రాజకీయాల్లో అవమానాలు అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చానాని ఈటెల రాజేందర్ చెప్పుకొచ్చారు. హుజురాబాద్ బిడ్డలు తనను అప్పుడు కాపాడుకు న్నారని ఇప్పుడుడు కూడా కాపాడుతారని ఉద్ఘాటించారు. బీజేపీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని ఈటెల చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని, తనకు తెలియని వారు లేరని ఓ బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు.దేశ ప్రధాని మోదీ వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని నొక్కిచెప్పారు.



ఇక స్ట్రీట్ ఫైట్ ఉండదని స్టైట్ ఫైట్ మాత్రమే ఉంటుంది అనుకోవడం మీరేమైనా వీధి రౌడీలా.? అని,ఓట్లు వేసే ప్రజా అభిప్రాయాలూ తీసుకోకుండా తెరవెనుక కేంద్రపదవులు అనుభవిస్తున్న నాయకుల పాత్రతోనే పార్టీని బలహీన పరిచే కుట్ర జరుగుతున్నదని పలువురు బీజేపీ నాయకుల కార్యకర్తలు విమర్శలు గుప్పిస్తున్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ట్రీ ప్లాంటేషన్



**కామారెడ్డి,జూలై21(సూర్య రేఖ)** కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని మార్కండేయ మందిర ప్రగానంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.మందిర ఆవరణలో మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని,రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని ఆయన అన్నారు.భావి తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి వస్త్ర సంచులను వినియోగించుకోవాలని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు.పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జైపాల్ రెడ్డి అన్నారు.మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు నని ఆయన అన్నారు.

## బెల్లంపల్లి నూతన ఎస్ హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు



**బెల్లంపల్లి,జులై21(సూర్య రేఖ)** ఇటీవల బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్ హెచ్‌ఓ దేవయ్య బదిలీపై తాండూర్ మండలంకు వెళ్లారు.ఆయన స్థానంలో బెల్లంపల్లి ఒకటవ పట్టణం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ హెచ్‌ఓగా శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు.పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు సిబ్బంది,ప్రజలు సహాయ సహకారాలు అందించాలన్నారు.


## బ్రాండ్ల పేరిట దగా వంట నూనెల కల్తీ





**కామారెడ్డి,జూలై21(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లాలో వంటనూనెల కల్తీ వ్యాపారం జోరుగా సాగుతుంది.పలు కంపెనీల బ్రాండ్లను వినియోగిస్తూ కల్తీలకు పాటుపడుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పల్లెల నుంచి వస్తున్న ప్రజలకు వంట నూనెల కల్తీ వ్యాపారం జోరుగా సాగుతోంది.పలు కంపెనీల బ్రాండ్లను వినియోగిస్తూ కల్తీలకు పాల్పడు తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పల్లెల నుంచి వస్తున్న ప్రజలకు తక్కువ ధరలకు ఆశ చూపించి నాణ్యతలేని వంట నూనెలను విక్రయిస్తున్నారు.వంట నూనెల కల్తీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.కామారెడ్డి జిల్లా నుంచి పోరుగున ఉన్న మెదక్ నిజామాబాద్ జిల్లాకు రోజుకు వేల లీటర్ల ఆయిల్ సరఫరా అవుతుంది.నాసిరకం వంటనూనె ప్యాకింగ్లకు కంపెనీ లేబులతో నాణ్యమైన వంట నూనెగా నమ్మిస్తూ విక్రాయలు కొనసాగిస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో ఎక్కడ చూసినా కల్తీ రాజ్యమేలు తోంది.చిన్నపిల్లలు తాగే పాలు వంటలో వాడే కారం బియ్యంలాంటి వంటకు ఉపయోగించే వాటిని కల్తీ చేస్తున్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిరిసిల్ల రోడ్లోని రోడ్డు ఇరువైపులా కారంపొడి దుకాణంలో వెలిశాయి. ఎండుమిర్చిని రోడ్డుపై పోసి అలాగే అమ్ముతున్నారు.రోడ్డుపై పోయే వేలాది వాహనాల దుమ్ముధూళి ఈ మిర్చిపై పడి ప్రజల ఆరోగ్యానికి హానికరం చేస్తుంది.ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు ఇటువైపు చూడడం లేదు.ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్పెక్టర్లు తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# అటవీ శాఖ ఆంక్షలు తొలగించాలని నిరాహార దీక్ష





**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,జులై21(సూర్య రేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కేంద్రంలో ఈ నెల 16వ తేదీ నుంచి సామాజిక పోరాట సమితి అధ్యక్షుడు శ్రీరాముల భూమాచారిం,ఎస్టీ మోర్చా జిల్లా బిజెపి అధ్యక్షుడు అజ్మీరా బద్రి నాయక్,భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు గోలి చందు,రాజు నాయక్ జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. సోమవారం భూమా చారి మాట్లాడుతూ..కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలలో ఆంక్షలు తొలగించాలని ప్రభుత్వం జీఓ జారీ చేసిన అధికారులు మాత్రం జీవోను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారని అటవీశాఖ కవ్వాల్ టైగర్ జోన్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కఠినమైన నిబంధనల వలన ఈ ప్రాంతం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని దండ పెల్లి,జన్నారం,కడెం,ఉట్నూర్ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని భారీ వాహనాల రాకపోకలు నిలిపివేయడంతో ఈ ప్రాంతాలలో వ్యాపారస్తులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు.అనంతరం బద్రీనాయక్ చందు మాట్లాడుతూ..ఈ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అటవీ చెక్పోస్టుల వద్ద రుసుముల వసూలు నిలిపివేసి భారీ వాహనాల రాకపోకలను 24 గంటల అనుమతించాలని కఠిన నిబంధనాలను తొలగించాలని అప్పుడే ఈ ప్రాంతం ప్రజలు వ్యాపారస్తులు అభివృద్ధిని నోచుకుంటారని తెలిపారు.ఈ ప్రాంతంలో టైగర్ ఉందా? లేదా? అన్న అయోమయంలో ఉన్న అధికారులు టైగర్ జోన్ పేరిట సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేయకూడదని రాజు తెలిపారు.అధికారులు స్పందించే వరకు నిరాహార దీక్ష కొనసాగిస్తామని తెలుపుతూ నాలుగు రోజుల నుండి నిరాహార దీక్ష కొనసాగిస్తున్న భూమా చారి,బద్రీ నాయక్ లకు చందు,రాజు,రాము శీతల పానీయాలు అందజేసారు.

# అఖిల భారత జాతీయ ఓబీసీ 10 వ మహా సభకు ఛలో గోవా

## మహా సభ పోస్టర్లను ఆవిష్కరించిన బీసీ సంక్షేమ సంఘం




**మందమర్రి,జులై21(సూర్య రేఖ)** గోవా కేంద్రంగా ఆగస్టు 7న జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహా సభకు విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్,పట్టణ యూత్ అధ్యక్షులు ముదారపు శేఖర్ లు కోరారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ లు పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు ఉదారి చంద్రమోహన్ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నీలకంఠేశ్వర్ రావుల సారథ్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఛలో గోవా పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారత దేశ వ్యాప్తంగా 29 రాష్ట్రాల భారీగా బీసీలు తరలివస్తున్నారని,జిల్లాలోని బిసిలంతా మహాసభకు తరలి రావాలన్నారు. పాలితులుగా ఉన్నవాళ్ళం నేడు పాలకులం కావాలనే ఎజెండాతో పోరాడి అంతిమంగా రాజకీయ అధికారాన్ని సాధించి బీసీల ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పాలని వారు కోరారు. మేమెంతో..మాకంత..అనే నినాదంతో హక్కుల కోసం పోరాడి విజయాలు సాధించుకుంటు న్నామని అన్నారు.చక్కని బీచ్ లతో పర్యాటక కేంద్రమైన గోవాలో నిర్వహిస్తున్న మహా సభకు బీసీలంతా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ నాయకులు తడిగొప్పుల రవిరాజ,జాడ క్రాంతి కుమార్ చెప్పాల రమేష్,కలీం,యోగానంద రావు సంపత్ కలీల్ ఎర్రన్న,యాదగిరి,చింతల రమేష్,గరిగె సుమన్ ముష్కే అఖిల్,శ్రావణ్,అర్కటి రవీందర్ అనిల్, ఒమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలను నివారించేందుకు స్వీయ రక్షణతో విధులు నిర్వహించాలి

బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం రఘుకుమార్




**మందమర్రి,జులై21(సూర్య రేఖ)** సింగరేణి కార్మికులు భద్రత ప్రమాణాలు పాటిస్తూ స్వీయ రక్షణతో విధులు నిర్వహిస్తే ప్రమాదాలను నివారించవచ్చని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘుకుమార్,ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ విజయ్ ప్రసాద్ లు అన్నారు. సోమవారం పట్టణంలోని స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో ఈపి ఆపరేటర్స్,ఎంవి డ్రైవర్లకు రెండు రోజుల సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలుపై శిక్షణ కార్యక్రమం,రక్షణ అంతర్గత విభాగంచే ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈపి ఆపరేటర్స్,ఎంవి డ్రైవర్స్ భద్రత ప్రమాణాలు పాటిస్తూ,జాగ్రత్తగా విధులు నిర్వహించాలని,గనులలో ప్రమాదాల నివారణకు సిఎంఆర్ 2017 లో నిర్దేశించిన రెగ్యులేషన్ ప్రకారం సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలు పరచడం,ఎస్ఎంపి పాటించాలని ఏమైనా లోటుపాట్లు ఉంటే సంబంధిత సూపర్వైజర్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చి భద్రత చర్యలు చేపట్టి ప్రమాదాలు నివారించాలన్నారు.సింగరేణిలో రక్షణ పెంపొందించడానికి యాజమాన్యం తన వంతు బాధ్యతగా శిక్షణ కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.ఈపీ ఆపరేటర్స్,ఎంవి డ్రైవర్స్ రక్షణ చర్యలను పూర్తిగా అవగాహన చేసుకోని ప్రమాద రహిత సింగరేణిగా తీర్చిదిద్ది సంస్థ లక్ష్యాన్ని సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి భూ శంకరయ్య ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,వృత్తి శిక్షణ కేంద్రం మేనేజర్ శంకర్,రక్షణాధికారి విజయ్ కుమార్,వృత్తి శిక్షకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి,జూలై21(సూర్య రేఖ)**కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..మల్లికార్జున ఖర్గే ఆయురారోగ్యాలతో ఉండాలని,కాంగ్రెస్ పార్టీ తరపున భగవంతుణ్ణి కోరుతున్నట్లు ఆయన తెలిపారు.ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సుధాకర్,వంశీకృష్ణ,మమత,సాయిబాబా,పార్టీ నాయకులు బండారి శ్రీకాంత్,కనపర్తి అరవింద్,యూత్ సభ్యులు మహేష్, పండు,శ్రీకాంత్,శశి,శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి జాతర అన్నదాన ప్రసాదం..

తాపీ మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..





**చేగుంట,జులై21(సూర్యరేఖ)** చేగుంట మండల కేంద్రంలోని శ్రీశ్రీ మహంకాళి దేవాలయ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.అమ్మవారి జాతర సందర్భంగా సోమవారం ఉత్సవాల భాగంగా సోమవారం అమ్మవారికి సమర్పించిన చీరల వేలం వేశారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని చేగుంట తాపీ మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చేగుంట మండల చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వారిని దర్శించుకొని అమ్మవారి అన్నదాన ప్రసాదం స్వీకరించినారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఉసికే శ్రీనివాస్ మాట్లాడుతూ...చేగుంట మండల కేంద్రంలోని శ్రీఉజ్జయిని మహంకాళి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని,ఉత్సవాలు దాతల సహకారంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మూడు రోజులు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయడం,అదేవిధంగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉసికె శ్రీనివాస్,మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్,సంద్రగు స్వామి,అయిత పరంజ్యోతి,కరణం గణేష్,కురుమ లక్ష్మి,కోయల్కర్ రాజేష్,చిట్టబోయిన శ్రీనివాస్,ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ ట్రఫోర్డ్‌లో అన్నీ పరాజయాలే.. గిల్ సేన చరిత్ర తిరగరాసేనా?

అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో వెనకంజ వేసిన టీమిండియా ఓల్డ్ ట్రఫోర్డ్ లో విజయం సాధిస్తేనే సిరీస్ సమం చేస్తుంది. అయితే.. ఇంగ్లండ్ పర్యటనలో భారత జట్టుకు అక్కడి పరిస్థితులే కాదు గత రికార్డులు కూడా సవాళ్లు విసరుతున్నాయి. అవును.. ఈ మైదానంలో గత తొమ్మిది మ్యాచుల్లో ఒక్కదాంట్లోనూ ఇండియా గెలుపొందలేదు. నాలుగు టెస్టుల్లో ఆతిథ్య జట్టు జయకేతనం ఎగురవేయగా.. భారత్ నాలుగింటిని డ్రా చేసుకుంది. ఈ నేపథ్యంలో లార్డ్స్ ఓటమి నుంచి తేరుకొని శుభ్‌మన్ గిల్ సేన పంజా విసిరితే తప్ప సిరీస్‌ను కాపాడుకోవడం కష్టం. రాహుల్ ద్రవిడ్ సారథ్యంలో 2007లో ఇంగ్లండ్ గడ్డపై చివరిసారిగా భారత జట్టు టెస్టు సిరీస్ గెలిచింది. ఆ తర్వాత ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ.. ఇలా ఎందరో కెప్టెన్లు మారినా పరాజయమే పలకరించింది. కానీ, గత రికార్డులను చెరిపేస్తూ..బర్మింగ్‌హమ్‌లో చరిత్రాత్మక విజయంతో రికార్డులు నెలకొల్పిన గిల్ బృందం చేజేతులా లార్డ్స్‌లో ఓడిపోయింది. ప్రస్తుతం టెస్టు సిరీస్‌లో 2-1తో వెనబడిన టీమిండియాకు ఓల్డ్ ట్రఫోర్డ్ మ్యాచ్ చావోరేవో లాంటిది. అయితే.. గత రికార్డులు మాత్రం అనుకూలంగా లేవు. ఎందుకంటే.. భారత్ ఒక టెస్టు సిరీస్‌లో 2-1తో వెనుకంజలో ఉన్న ప్రతిసారి ప్రత్యర్థికి తలొగ్గింది. గెలవడం కాదు కదా కనీసం డ్రా కూడా చేసుకోలేకపోయింది. అందుకే.. ఈసారి కూడా ట్రోఫీ పోయినట్టేనా అని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు.

# భక్తులను కాపాడుకోవలసిన భారం,బాధ్యత నాదే







**నాంపల్లి,జూలై21(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతీ,సాంప్రదాయాలు ఉట్టిపడేలా కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో బోనాల పండుగ ఉత్సవాలు భక్తజనుల కోలాహలం మద్యలో అత్యంత ఘనంగా జరిగాయి.భక్తజనులతో పాటు వివిధ సంఘాల,పార్టీల నాయకులు,కార్యకర్తలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోతురాజుల ఆటపాటలతో శివసత్తుల విన్యాసాలతో ఆచార వ్యవహారాలతో సాంప్రదాయలకు అనుగుణంగా బలిహరణ భవిశ్యవాణి తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

**రంగం (భవిష్యవాణి)**

కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయం వద్ద భవిశ్యవాణి కార్యక్రమంలో సుశీలమ్మ పచ్చికుండ పై అమ్మవారికి అభిముఖంగా నిలబడి భవిష్యవాణి వినిపించారు.ఈ ఏడు సంతోషంగా ఉందన్నారు. భక్తులు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేయాలన్నారు.భక్తులు అమ్మవారికి ఇంత చేసినా తృప్తి కలుగడం లేదని,మరో 7 వారాల పాటు ఆదివారం,మంగళవారం,గురువారం అమ్మవారికి సాకలు సమర్పిస్తూ మారు బోనాలను సమర్పించుకోవాలని తెలియజేశారు.ఆడవారు ఎరుపు గాజులు ఆకుపచ్చగాజులు కలిపి వేసుకోవాలని తెలిపారు.సకాలంలో వర్షాలు రాక ఇబ్బందులు ఎదురౌతాయని,అనావృష్టితో వర్షాల వల్ల ఇబ్బందులు ఎదురై కాలువలన్ని ఏరులై పారుతాయన్నారు.అంటువ్యాదులు ప్రభలకుండా ప్రజలను కాపాడుకుంటానని,మీరు నన్నే నమ్ముకున్నారు కాబట్టి నేనే మిమ్మల్ని వేంటుండి నడిపిస్తానని.భక్తులను కాపాడుకోవలసిన బాధ్యత,భారం తనదేనన్నారు.

**ఆటపాటలతో భక్తి శ్రద్ధలతో పలహార ండ్ల ఊరేగింపు...**

కార్వాన్,గుడిమల్కాపూర్,జియాగూడ డివిజన్ల పరిసర ప్రాంతాల నుండి ఆయా ప్రాంతాలలో కొలువైన అమ్మవార్ల ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఘట్టాలను పోతురాజుల ఆటపాటలతో,శివసత్తుల విన్యాసాలతో పురవీథుల గుండా ఊరేగిస్తు మార్గమధ్యలో భక్తులు ఏర్పాటు చేసిన స్వాగత వేదికల వద్ద భక్తులు సాకలు,పూజలు అందుకుంటూ కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయం గుండా వెళ్తూ అమ్మవారి ఆశీస్సులు అందుకుంటూ కార్వాన్ ప్రాంతమంతా భక్తితో పరవశించిపోయింది.పలు స్వాగత వేదికల వద్ద చిన్నారులతో దేవతా మూర్తుల,పౌరాణిక వేశధారణలు పలువురిని ఆకర్షించి మంత్రముగ్ధుల్ని చేస్తూ కన్నుల పండువగా సాగాయి.

# మిస్టరీగా మారిన అనిల్ కేసును చేదించిన పోలీసులు

- హత్యకుట్రలో ఏడుగురు నిందితులు...
- ఐదుగురు అరెస్ట్... పరారీలో ఇద్దరు...
- కేసు వివరాలను వెల్లడించిన మెదక్ ఎస్పీ డివి శ్రీనివాసరావు...






**కొల్చారం,జులై21(సూర్య రేఖ):** మెదక్ జిల్లాలో గత వారం రోజుల క్రితం సంచలనం రేపిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మారెల్లి అనిల్ కుమార్ హత్య మిస్టరీ వీడింది.హత్యపై పెద్ద ఎత్తున డబ్బుల విషయంలోనే హత్య జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి.కానీ గత కొంతకాలంగా అనిల్ కు స్థానికంగా జరుగుతున్న భూ తగాదాలు ఆర్థిక అంశాలే హత్యకు ప్రధాన కారణంగా పోలీసులు తేల్చారు.హత్యకు సూత్రధారులైన ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు వెల్లడించారు. మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీ మహేందర్ తో కలిసి సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు.అనిల్ హత్యకు సంబంధించిన వివరాలు ఆయన వెల్లడించారు. కొల్చారం మండలం పైతరకు చెందిన మారెల్లి అనిల్ కుమార్ ఈ నెల 14 సాయంత్రం కారులో ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో వరిగుంతం సబ్ స్టేషన్ వద్ద రెండు కార్లలో వచ్చిన దుండగులు గన్ తో కాల్చి హత్య చేసి వెళ్ళారు.మృతుడు అధికార పార్టీకి చెందిన జిల్లా దళిత ఎస్సీ సెల్ కార్యదర్శి కావడం ఎవరు హత్య చేశారన్న కోణంలో పలు రకాలుగా హత్యపై ప్రచారం జరగగా పోలీసులు సైతం అదే కోణంలో దర్యాప్తు చేసినా ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు.ఏడు ప్రత్యేక బృందాలతో విచారణ చేసి అనిల్ కు ఉన్న గొడవలపై ఆరా తీశారు.పైతరకు చెందిన రవీందర్ రెడ్డి,రంగంపేట కు చెందిన పడేపు నాగరాజు అతని సోదరుడు పడేపు నాగభూషణంకు అనిల్ తో శ్రతృత్వం ఉన్నట్లు గుర్తించారు.మృతుడు అనిల్ రవీందర్ రెడ్డి భార్య లక్ష్మి వద్ద అనుచరుడిగా గత కొంతకాలంగా కొనసాగాడు.కరోనాతో లక్ష్మి మృతి చెందిన తరువాత రవీందర్ రెడ్డి వద్దనే అనిల్ ఉన్నాడు.సంగాయిపేట పెట్రోల్ పంపు స్థలంతో పాటు రవీందర్ రెడ్డి భూమి కౌలు విషయంతో ఇద్దరి మధ్య గొడవ జరుగుతుంది.దీనితో పాటు రవీందర్ రెడ్డిపై గ్రామంలో వివాహేతర సంబంధంపై తప్పుడు ప్రచారం చేయడం వంటి వాటిపై కోపంతో ఉన్నాడు.అనిల్ చేస్తున్న తీరుపై రవీందర్ రెడ్డి తన సన్నిహితుడైన నాగరాజుకు చెప్పాడు.రవీందర్ రెడ్డి భార్య సంవత్సరికంలో అనిల్ గ్యాంగ్ తాగి వచ్చి అసభ్యకరంగా ప్రవర్తించటంపై నాగరాజు,రవీందర్ రెడ్డి చర్చించుకున్నారు.అనిల్,నాగరాజు ఒకప్పుడు స్నేహితులుగా కాగా కాలక్రమేణా వీరిద్దరి మధ్య వివాదాలు నెలకొన్నాయి.నాగరాజు రాబోయే ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తానంటే గెలిపించనని అనిల్ చెప్పడం,రవీందర్ రెడ్డికి చెందిన ఫ్లాట్ ను నాగరాజు అమ్మకుండా అడ్డుకోవడం,తన తల్లి పేరిట మంజూరైన ఇంటిని అనిల్ రద్దు చేయించిన కోపంతో పాటు తన సోదరుడు నాగభూషణం వద్ద తీసుకున్న రూ.6 లక్షల రుణం చెల్లించకపోగా నాగభూషణంకు ఉన్న ఆరోగ్య సమస్యలు బహిరంగ వెల్లడిస్తానని బ్లాక్ మెయిల్ చేశాడన్న ఆరోపణలు ఉన్నట్లు తెలిపారు.ముగ్గురి టార్గెట్ అనిల్ కావడమే,అనిల్ కుమార్ తో ముగ్గురికి శత్రుత్వం ఉండడంతో అనిల్ ను హత్య చేయడమే సమస్యకు పరిష్కారంగా భావించారు.సూరారంలో విజయవాడకు చెందిన షాబుద్దీన్ గ్యారేజీలో మర్డర్ స్కెచ్ వేశారు.అనిల్ వద్ద గన్ ఉంటుందని,కత్తితో పడితే తమ పైనే ఎటాక్ చేసాడని ఊహించి ఫరీద్ కి బీహార్ లో పరిచయం ఉన్న సచిన్ కుమార్ వద్దకు జూన్ 27 న హైదరాబాద్ నుంచి ఇండిగో విమానం లో పాట్నా వెళ్లి రూ.1.50 లక్షలకు గన్,పది బుల్లెట్స్ కొనుగోలు చేశాడు.అక్కడ నాలుగు బుల్లెట్స్ కాల్చి తుపాకీ కాల్చడం నేర్చుకొని రైల్ ద్వారా తిరిగి వచ్చాడు.ఈ నెల 13 న మర్డర్ ప్లాన్ కోసం డీసీఎంలో నాగరాజు,షాబుద్దీన్,చిన్న రెక్కీ నిర్వహించారు.14 న ఫరీద్ హైదరాబాద్ కు అనిల్ వస్తున్నట్లు సమాచారం ఇచ్చాడు. హైదరాబాద్ వస్తున్న అనిల్ ను వెంబడించి వరిగుంతం సబ్ స్టేషన్ వద్ద నాగభూషణం మారుతి కారును అడ్డు పెట్టాడు.స్విఫ్ట్ కారులో షాబుద్దీన్,ఫరీద్,చిన్నలు వచ్చారు.కారులో దిగిన షాబొద్దీన్ తన వద్ద ఉన్న గన్ తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపినట్లు చెప్పారు.దాడికి ముందు అనిల్ పారిపోయే ప్రయత్నం చేసి విఫలం అయ్యాడు.కారు ఎక్స్ లెటర్ నొక్కినప్పుడు నియంత్రణ కోల్పోయి కారు వెనక పక్కన ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ గేట్ ను ఢీ కొట్టినట్లు తెలిపారు.అనిల్ వద్ద డబ్బుకు తీసుకుని దొంగతనం,ఆర్థిక హత్యగా చేసే ప్రయత్నం చేశారని ఎస్పీ వివరించారు.అనిల్ హత్యలో రవీందర్ రెడ్డి నాగరాజు నాగభూషణం షాబుద్దీన్ ఫరీద్,చిన్న అశోక్ ల ప్రమేయం ఉండగా షాబుద్దీన్,చిన్నలు మినహా మిగతా ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద గన్,మొబైల్ ఫోన్ లు,కారు షిఫ్ట్,డీసీఎం,టియాగో,మారుతి కారు విడి భాగాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో డీఎస్పీ ప్రసన్న కుమార్,తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్,సీఐ రాజశేఖర్ రెడ్డి,జాన్ రెడ్డి వెంకట రాజా గౌడ్,ప్రవీణ్ రెడ్డి శంకర్ శ్రీనివాస్ గౌడ్,సుభాష్ గౌడ్,రంజిత్ రెడ్డి,బాల్ రాజ్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియాలోని సింగరేణి క్రీడాకారులకు దుస్తులు,కిట్లు ఇవ్వండి..

ఐఎన్టియుసి నాయకులు



**మందమర్రి,జులై21(సూర్యరేఖ)** మందమర్రి ఏరియాలోని సింగరేణి కార్మిక క్రీడాకారులకు ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలిగించే క్రీడలకు సంబందించి గత రెండు సంవత్సరాలుగా దుస్తులు,కిట్లు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని,ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి క్రీడలకు సంబంధించిన పరికరాలు అందజేస్తే వారు మరింత నైపుణ్యతను కనబరచి సింగరేణి సంస్థకు పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తారని ఐఎన్టీయూసీ నాయకులు కోరారు. ఈ మేరకు ఐఎన్టియూసి మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి సమ్మయ్య,చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్,లు సోమవారం ఎస్ఓ టుజిఎం విజయప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు వై సత్యనారాయణ,ఏరియా సెక్రటరీ బాపు,ఏరియా కమిటీ నాయకులు ఆంజనేయులు, పిట్ సెక్రటరీలు సాంబయ్య నక్కబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఎగుమతుల జోరు




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఆటోమొబైల్ ఎగుమతులు 22 శాతం వృద్ధి చెందినట్లు భారత ఆటోమొబైల్ తయారీదారుల సమాఖ్య (సియామ్) వెల్లడించింది. ఈ కాలంలో మొత్తం ఎగుమతులు 14,57,461 యూనిట్లుగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇవి 11,92,566 యూనిట్లుగా ఉన్నాయి. ప్యాసింజర్ వాహన ఎగుమతులు రికార్డు స్థాయికి చేరటంతో పాటు ద్విచక్ర, వాణిజ్య వాహన విభాగాల్లో బలమైన పెరుగుదల ఈ వృద్ధికి కారణమని సియామ్ పేర్కొంది. జూన్ త్రైమాసికంలో ప్యాసింజర్ వాహన ఎగుమతులు 2,04,330 యూనిట్లుగా ఉన్నాయి. పశ్చిమాసియా సహా అమెరికా మార్కెట్లలో స్థిరమైన డిమాండ్ కారణంగా ఎగుమతులు గణనీయంగా పెరిగాయని తెలిపింది. ఈ కాలంలో ద్విచక్ర, వాణిజ్య వాహన ఎగుమతులు 23 శాతం వృద్ధితో వరుసగా 11,36,942 యూనిట్లు, 19,427 యూనిట్లుగా ఉన్నాయి. జూన్ త్రైమాసికంలో దేశీయ కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకీ 96,181 యూనిట్లను ఎగుమతి చేసి మార్కెట్లో తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. 2030 నాటికి దేశీయ ద్విచక్ర వాహన మార్కెట్లో వాటా 30 శాతానికి పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్స్ ఇండియా (హెచ్‌ఎంఎస్ఐ) వెల్లడించింది. ప్రస్తుతం దేశీయ మార్కె ట్లో 27 శాతం వాటాతో హోండా రెండో స్థానంలో ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ద్విచక్ర వాహన విక్రయాలు 1.88 కోట్ల యూనిట్లుగా ఉండగా హోండా మోటార్‌సైకిల్ విక్రయాలు 47.89 లక్షల యూనిట్లుగా ఉన్నాయి. కాగా హీరో మోటోకార్ప్ 54.45 లక్షల యూనిట్ల విక్రయాలతో అగ్రస్థానంలో ఉంది.

## భారత్ నుంచి తరలిన 5 బిలియన్ల పెట్టుబడులు



పెట్టుబడిదారులకు భారత ఆర్థిక వ్యవస్థ ఆకర్షణీయంగా కనబడుతున్నట్లు లేదు. ఈ నేపథ్యంలోనే ఇక్కడి పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లు విదేశాల్లో పెట్టుబడులకు ఎక్కువగా మొగ్గు చూపిస్తున్నారని తెలుస్తోంది. ఇందుకు భారత్ నుంచి బయటకు వెళ్లిన ఎఫ్‌డిఐల గణంకాలే నిదర్శనం. ప్రస్తుత ఏడాది జూన్‌లో బయటికి తరలిపోయిన ఎఫ్‌డీఐలు 5.03 బిలియన్ డాలర్లకు చేరింది. గతేడాది ఇదే నెలలో ఈ మొత్తం 2.9 బిలియన్ డాలర్లతో పోల్చితే దాదాపు 74 శాతం పెరుగుదల చోటు చేసుకుందని స్వయంగా ఆర్‌బిఐ గణంకాలే స్పష్టం చేస్తున్నాయి. విదేశాలకు తరలిపోయిన వాటిలో ఈక్విటీ పెట్టుబడులు 2.04 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇవి గతేడాది ఇదే నెలలోని 670.7 మిలియన్ డాలర్లతో పోల్చితే మూడు రెట్ల పెరుగుదల చోటు చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్ కాలంలో విదేశాలకు తరలిపోయిన పెట్టుబడులు 6.64 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో 4.3 బిలియన్ పెట్టుబడులు తరలిపోయాయి.

# మెదక్ జిల్లాకు కాళేశ్వరం నీళ్లు తెచ్చాం





పలహారం బండి ఊరేగింపులో
మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

**చేగుంట,జులై21(సూర్యరేఖ)** చేగుంట పట్టణ కేంద్రంలో మూడు రోజుల నుంచి జరుగుతున్న మహంకాళి అమ్మవారి జాతర ఉత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం చేగుంట గ్రామానికి చెందిన డిష్ రాజు ఫలహారం బండి రథోత్సవ కార్యక్రమాలు ఎంతో వైభవంగా ఘనంగా జరిగాయి.ఇట్టి కార్యక్రమానికి ప్రత్యేక అతిధులుగా మాజీ మంత్రివర్యులు,సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు,దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి,మెదక్ మాజీ శాసనసభ్యులు పద్మా దేవేందర్ రెడ్డి,ఎస్టి,ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య,లు పాల్గొని మహంకాళి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డిష్ రాజు ఏర్పాటు చేసిన పలహారం బండికి రథోత్సవానికి హాజరైనారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ. చేగుంట బోనాల జాతర,ఫలహారం బండి రథోత్సవం చూస్తుంటే సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి బోనాల జాతర గుర్తుకు వస్తుందని



అన్నారు.కెసిఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందని అన్నారు.మెదక్ జిల్లాకు కాలేశ్వరం నీళ్లు తెచ్చాం అని అన్నారు.జాతీయ రహదారులపై ఎన్నో ఫ్లైఓవర్లను నిర్మించి ప్రజల కోసం పాటుపడుతున్నట్టు తెలిపారు.అలాగే ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలోనే తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో పాడిపంటలతో తులతూగడం జరిగిందని పేర్కొన్నారు.తెలంగాణ కోసం పోరాటం చేసిన కేసీఆర్ తర్వాత తెలంగాణ అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు. తెలంగాణలో ఎక్కడ చూసినా కేసీఆర్ చేసిన అభివృద్ధి జాడలే కనిపిస్తున్నాయని, తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ గుడికట్టుకున్నాడని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఏం కోల్పోయామో తెలంగాణ ప్రజలు ఆలోచిస్తున్నారని ఆయన తెలిపారు.కెసిఆర్ హయాంలోనే సబ్బండ మతాల పండుగలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు.ఎక్కడో ఉన్న గోదావరి జిల్లాలను ఇక్కడ వరకు పారించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు.ఉప కాలువలు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అమ్మవారి దీవెనలతో దుబ్బాక నియోజకవర్గ ప్రజలు పాడి పంటలతో,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సకాలంలో వర్షాలు కురియాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో డిష్ రాజు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి సోలిపేట సతీష్ చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ ఉసికె శ్రీనివాస్ అలీ ల్యాబ్ రవి అన్నం రవి సోమ సత్యనారాయణ పంతులు రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి కాంగ్రెస్‌లో కీచులాటలు

**నల్గొండ :** ఉమ్మడి నల్గొండ జిల్లాలోని తుంగతుర్తి కాంగ్రెస్‌లో వర్గపోరుకు పెట్టింది పేరు. ఇది కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సొంత నియోజకవర్గం. 2009 వరకు ఈ సెగ్మెంట్ జనరల్ క్యాటగిరి కింద ఉండటంతో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఇక్కడ నుంచి నాలుగు సార్లు ప్రాతినిధ్యం వహించారు. 2009 తర్వాత ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంగా మారడంతో..ఆయన సూర్యాపేటకు షిఫ్ట్ అయ్యారు. అయినా తన సొంత సెగ్మెంట్ తుంగుతుర్తి పాలిటిక్స్ తన కనుసన్నుల్లోనే జరిగేలా చూసుకుంటారు దామోదర్ రెడ్డిఇప్పటికీ తుంగతుర్తిలో దామోదర్ రెడ్డికి బలమైన అనుచరవర్గం ఉంది. అందుకే అక్కడ ఎవరు పోటీ చేయాలన్నా.. దామోదర్ రెడ్డి మద్దతు ఉండాల్సిందే. అయితే గతంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్‌గా ఉన్న అద్దంకి దయాకర్, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న మందుల సామేల్.. దామోదర్ రెడ్డి వర్గాన్ని పక్కనపెట్టి పనిచేయాలని ప్రయత్నిస్తుండటంతో గ్రూప్ వార్ రచ్చకెక్కుతోంది. దీంతో నియోజకవర్గంలో ఏ కార్యక్రమం జరిగినా.. ఆధిపత్యపోరు.. పరస్పరం దాడులతో ఇష్యూ అవుతోంది. రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవం కోసం సీఎం రేవంత్ రెడ్డి తాజాగా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరిలో పర్యటించారు. ఈ సందర్భంగా భారీ ఏర్పాట్లు చేశాయి పార్టీ శ్రేణులు. అయితే సీఎంకు స్వాగతం పలుకుతూ మాజీ మంత్రి దామోదర్ రెడ్డి వర్గం పెట్టిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చింపేశారు.ఎమ్మెల్యే తనయుడే ఫ్లెక్సీలను చింపేశారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇక గతంలోనూ పలు కాంట్రవర్సీల్లో మందుల సామేల్ పేరు ప్రచారం జరిగింది. కమిషన్ ఇవ్వాలంటూ లిక్కర్ వ్యాపారులతో ఆయన మాట్లాడినట్లు బయటికొచ్చిన వీడియోతో విమర్శలు ఎదుర్కొన్నారు ఎమ్మెల్యే. ఇక సొంత పార్టీ నేతలతో వైరం ఉండే ఉంది. ఈ అంశాలన్నీ సీఎం దృష్టికి వెళ్లడంతోనే..



తిరుమలగిరి సభా వేదికగానే..పద్ధతి మార్చుకోవాలని డైరెక్ట్‌గా స్థానిక ఎమ్మెల్యేకు చురకలు అంటించారు రేవంత్.అసంతృప్తిగా ఉన్నవాళ్లను కూడా కలుపుకొని పోవాలని వేదిక మీదే చెప్పారు సీఎం రేవంత్. అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలు అంతా ఒక్కటై గెలిపించారు..ఇప్పుడు వాళ్లను నువ్వు గెలిపించాలంటూ..తుంగతుర్తి ఎమ్మెల్యేపై చేయి వేసి మరీ మాట్లాడారు ముఖ్యమంత్రి. రేవంత్ మాటలను బట్టి చూస్తే..వ్యవహార శైలి మార్చుకోవాలని ఎమ్మెల్యేకి చెప్పినట్టేనన్న చర్చ జరుగుతోంది. అయితే ఎమ్మెల్యే సామెల్ అందర్నీ కలుపుకొని పోవడం లేదని..పాతవారిని పక్కనపెట్టి కొత్తవారిని ప్రోత్సహిస్తున్నారని లోకల్ లీడర్లు ఆరోపిస్తున్నారు.పాత కాంగ్రెస్ నేతలకు, కొత్త క్యాడర్‌కు గ్యాప్ ఉందన్న ప్రచారం జరుగుతోంది. వీటన్నింటిని ఇంటెలిజెన్స్ వర్గాలు ఎప్పటికప్పుడు సీఎంకు నివేదిస్తూనే ఉన్నాయట. దీంతో ఆయన కూడా నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై దృష్టి పెట్టారని.. అందులో భాగంగానే సభాముఖంగా అందరికీ విషయం అర్థం అయ్యేట్టు చెప్పారన్న చర్చ జరుగుతోంది. ఇప్పటికైనా ఆధిపత్య పోరు సమసిపోతుందా లేక ఎవరికీ వారే అన్నట్లు నడుచుకుంటారా అనేది వేచి చూడాలి.

# ఈటెల పార్టీపై చర్చ షురూ

**హైదరాబాద్ :** పేరు ప్రస్తావించకుండా భారతీయ జనతా పార్టీలో కీలక నాయకుడి మీద తీవ్రస్థాయిలో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టించాయి. ఇంతకీ ఏ నాయకుడిని ఉద్దేశించి ఆయన ఆ మాటలు మాట్లాడారు? శాంతంగా ఉండే ఆయన ఎందుకు ఒక్కసారిగా ఈ స్థాయిలో స్పందించారు? నిదానంగా మాట్లాడే ఆయన ఎందుకు ఈ రేంజ్ లో మండిపడ్డారు? అనే ప్రశ్నలకు సమాధానాలను రాజకీయ విశ్లేషకులు రకరకాలుగా చెబుతున్నారు.కమలం పార్టీ నుంచి బయటికి వెళ్లడానికి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు సిద్ధంగా ఉన్నారని.. ఇటీవల పార్టీ అధ్యక్ష పీఠాన్ని ఆయన అధిరోహించాలని అనుకున్నారని.. చివరి నిమిషంలో అది తప్పిపోయిందని.. అందువల్లే తన రాజకీయ ప్రస్థానాన్ని మార్చుకోవాలని అనుకుంటున్నారని ఆ పత్రిక తన కథనంలో పేర్కొంది. కొత్త రాజకీయ వేదికన ఏర్పాటు చేసేందుకు ఈటెల వేగంగా అడుగులు వేస్తున్నారని.. ఆయన సన్నిహితులు బహుజన జనతా సమితి పేరుతో ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేశారని ఆ పత్రిక వివరించింది. అందువల్లే ఆయన ప్రతి వార్డ్ మెంబర్ మనవాళ్లే అంటూ సందేశం ఇచ్చినట్టు తెలుస్తోందని ఆ పత్రిక రాసిన కథనంలో స్పష్టం చేసింది. పార్టీ పెట్టాలంటూ అభిమానులు తీసుకొస్తున్నారని.. అందువల్లే ఈటెల ఫైర్ బ్రాండ్ లాగా మాట్లాడారని ఆ పత్రిక విశ్లేషించింది.." లాభనష్టాలు.. సాధ్యా సాధ్యాలను పరిశీలించిన తర్వాత.. అందరిని కలుపుకొని పోయే విధంగా ప్రణాళిక రూపొందించి.. ఈటల పార్టీ పేరును ప్రకటిస్తారని" ఆ పత్రిక తన కథనంలో వెల్లడించింది.." భారతీయ జనతా పార్టీ అధిష్టానానికి అన్ని వివరించిన తర్వాతే కీలక ప్రకటన చేస్తారు. కొత్త పార్టీ విషయం బయటకి పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బిజెపిలో రాష్ట్రస్థాయి నేతలు కొట్టుకుంటున్నారు. అందువల్లే ఈనెల చివరిలో తాడోపేడో తేల్చుకోవడానికి ఎంపీ వర్గం సిద్ధమైందని" ఆ పత్రిక తన కథనంలో వివరించింది.వాస్తవానికి ఈటల రాజేందర్ ది పీడీఎస్ యూ నేపథ్యం. పైగా ఆయన వామపక్ష భావజాలం కలిగిన నాయకుడు. అందువల్లే ఆయన మాటలో సూటితనం కనిపిస్తుంది. భారత రాష్ట్ర సమితిలో కొనసాగినప్పుడు.. అంతకుముందు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నప్పుడు.. ఈటల రాజేందర్ నిక్కచ్చిగా వ్యవహరించేవారు. అందువల్లే ఆయన గులాబీ పార్టీకి ఓనర్లం అని వ్యాఖ్యానించారు. అదే ఆయనను ఆ పార్టీ నుంచి బయటికి వెళ్లేలా చేసిందని సన్నిహితులు అంటుంటారు. నాడు తన రాజకీయ గమనానికి సంబంధించి అనివార్య పరిస్థితుల్లో ఈటెల రాజేందర్ భారతీయ జనతా పార్టీలోకి వెళ్లారని.. అంతే తప్ప పార్టీ సిద్ధాంతాలు నచ్చిన కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.. ఏది ఏమైనప్పటికీ పార్టీ ఏర్పాటు చేయాలని.. రాజకీయ కార్య క్షేత్రాన్ని మార్చుకోవాలని ఈటెల అనుకుంటే.. అది తెలంగాణలో మరో పరిణామానికి దారితీస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## కళావైభవాన్ని చాటిన అల్ఫోర్స్ "నయా" సాంస్కృతిక కార్యక్రమాలు

**కరీంనగర్ :** విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల చక్కటి ప్రణాళికలను రూపొందించాలని వాటిలో పాల్గొనేందుకు సహకారం అందించడమే కాకుండా తగిన ప్రోత్సహకాలను ఇవ్వాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. దేశరాజుపల్లెలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో "నయా" పేరుతో ఏర్పాటు చేసినటువంటి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాల మరియు వావిలాలపల్లిలోని బాలికల జూనియర్ కళాశాల స్వాగత వేడుకలకు ముఖ్య అతిథిగా నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ప్రారంభానికి ముందు ఆయన సరస్వతి మాత చిత్రపటానికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగాన రేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కళావైభవాన్ని చాటి చెప్పాలని , కళల పరిరక్షణకై సమయం కేటాయించాలని విద్యార్థులకు తెలియపరచాలని కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రారంభం నాటి నుండి చక్కటి ప్రణాళికల ద్వారా వ్యూహాత్మకంగా, సంచలనాత్మక విజయాలను నమోదు చేస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి నిర్వచనంగా నిలుస్తున్నాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు.కార్యక్రమంలో భాగంగా వార్షిక ప్రణాళిక భాగంగా నిర్వహించినటువంటి పలు పోటీ పరీక్షలలో, ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు- ప్రధానంగా విద్యార్థి జీవితం విలువైనది రా ! నాటిక మంత్రముగ్ధులను చేసింది.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మల్లిఖార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

**కరీంనగర్ :** అఖిల భారత కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నగరంలోని ఇందిరా చౌక్ వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి దర్ రెడ్డి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా రెండు సార్లు ఎంపి గా గెలవడమే కాకుండా నిబద్ధతకు నిలువుటద్దంగా కాంగ్రెస్ పార్టీ ఎటువంటి ఆటుపోట్లు ఎదుర్కున్నా విడిచి పెట్టకుండా పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఖర్గే అని నరేందర్ రెడ్డి కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా ఖర్గే పని చేస్తున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.ఖర్గే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,సమద్ నవాబ్,కర్ర రాజశేఖర్,జీడి రమేష్,దండి రవీందర్,దన్న సింగ్,నిహాల్ అహ్మద్, వంగల విద్యాసాగర్,షబానా మహమ్మద్, నెల్లి నరేష్, ముల్కల కవిత,చింతల కిషన్ నాగుల సతీష్ ,గంగుల దిలీప్,కాంపెల్లి కీర్తి కుమార్,కొట్టె ప్రభాకర్, మాసూమ్ ఖాన్, ఖలీల్,ఆస్తాపురం తిరుమల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓయమిూర్ పెళ్లి కబురు ...!

కోయ భాషలో పెళ్లి పత్రిక
ఆవిష్కరించిన ఐటీడీఏ పీవో

**భద్రాద్రి కొత్తగూడెం:** కోయ భాషలో పెళ్లి పత్రిక వచ్చేసింది. ఇప్పటివరకు లుగులో శుభలేఖలు వేసుకున్న ఆదివాసీలు ఇక తమ వాడుక భాష అక్షర రూపం దాల్చడంతో నూతన సరళికి శ్రీకారం చుట్టారు. ఆదివాసీ వాడుక భాషను లిపి రూపంలో తీసుకొచ్చే ప్రయత్నం చేసిన భద్రాచలం ఐ.టి.డి. పి ఓ సఫలీకృతమైందని చెప్పొచ్చు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.పాల్వంచ గ్రామానికి చెందిన కన్న రాజు అనే ఆదివాసి యువకుడికి భద్రాచలం జగదీష్ కాలనీకి చెందిన పూనే లక్ష్మి శరణ్యతో ఆగస్టు 3న వివాహం ముహూర్తం ఖరారు చేశారు.ఈ క్రమంలో వీరి వివాహ వేడుక సంబంధించి కళ్యాణ ఆహ్వాన పత్రికను పూర్తిగా కోయ భాషలో ముద్రించారు. ఈ కళ్యాణ ఆహ్వాన పత్రిక చూడముచ్చటగా ఉంది.పందీర్ ముహూర్తం, పెళ్లి మూర్తం, మా సొంత నార్,కబూర్, కరంగానూర్ ఇయాల్ అంటూ...కోయ భాషలో శుభ ఘడియలు, వేదిక, విందు, ఆహ్వానించువారు ఈ పదాలను పొందుపరిచి భళా..ఆదివాసీ శుభ కళ్యాణ పత్రిక అనేలా రూపొందించారు. కళ్యాణ పత్రిక పై భాగాన భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఏఎస్ ప్రేరణతో 'కోయ భాషలో పెళ్లి శుభలేఖ అంటూ ముద్రించి పి.ఓ పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. సోమవారం ఈ ఆహ్వాన పత్రికను భద్రాచలం ఐటీడీఏ పీవో ఛాంబర్‌లో పిఓ రాహుల్ ఐఏఎస్ ఆవిష్కరించారు. కోయ భాష దినోత్సవం రోజునే కోయ భాషలో ఉన్న ఈ ఆహ్వాన పెళ్లి పత్రికను ఆవిష్కరించడం గమనార్హం. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ... కోయ భాషలో ఉన్న పెళ్లి పత్రికను చూడటం ఆనందకరంగా ఉందన్నారు. గిరిజనుల మాతృభాషలో లిపి అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఇందుకోసం భద్రాచలం ఐటిడిఏ ఎంతగానో చర్యలు తీసుకుందన్నారు. అంతరించిపోతున్న ఆదివాసి గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు భవిష్యత్తు తరాలకు అందించే ప్రయత్నంలో భాగంగానే భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆదివాసీల సంస్కృతిపై ప్రత్యేక అధ్యయనం చేసి ఆదివాసి తెగల ఇలవేల్పుల చరిత్రను సేకరిస్తున్నామన్నారు. నేటితరం గిరిజన బాలబాలికలకు, యువతి యువకులకు వారి భాష పై మక్కువ కలిగేలా ఐటీడీఏ ద్వారా నిర్వహిస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుక, గణతంత్ర దినోత్సవం వేడుక, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా అందించే ఆహ్వాన పత్రికలు, ప్రభుత్వ ఉద్యోగులకు అందించే ప్రశంసా పత్రాలు కోయ భాషలోనే ముద్రించి పంపిణీ చేయడం జరిగిందని పిఓ వెల్లడించారు ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు మరియు గిరిజన మహిళలు, పురుషులు పాల్గొన్నారు.

## రూ.2కే చొక్కా...

**మెదక్ :** ఒకప్పుడు బట్టలు, ఇతర వస్తువులు ఏవైనా కొనాలంటే.. పది షాపులు తిరిగే వారు.. లేదంటే ఓ పది మందిని ఆరా తీసి.. మంచి షాపులు ఎక్కడున్నాయో తెలుసుకుని షాపింగ్‌కు వెళ్లేవారు. మరి ఇప్పుడో.. అంతా రేటింగ్ మాయ. కర్చీఫ్ నుంచి కంచి పట్టు చీర వరకు ఏం కొనాలన్నా.. ఆన్‌లైన్‌లోనే. ఇక్కడ కస్టమర్ పరిగణలోకి తీసుకునేది రేటింగ్. దాని ఆధారంగానే కొనుగోలు చేస్తారు. ఇప్పుడు ఓ అడుగు ముందుకు వేసి ఇన్‌స్టా ఖాతాలను ఫాలో అవుతూ షాపింగ్ చేస్తున్నారుదుస్తులు లేకుండా మహిళల మృతదేహాలు.. స్కూల్ పిల్లలు కూడా.. 'ధర్మస్థల' కేసు ఏంటి? ఎవరిని కాపాడాలని చూస్తున్నారు?నేటి కాలంలో చాలా మంది ఇన్‌స్టాగ్రామ్‌ను వాడుతున్నారు. ఏమాత్రం సమయం చిక్కినా ఇన్‌స్టా రూల్స్ చూస్తూ సమయం గడుపుతుంటారు. యువతలో ఇన్‌స్టాకున్న క్రేజ్‌ను వాడుకుని.. తమ బిజినెస్‌లు ప్రచారం చేసుకుంటున్నారు కొందరు వ్యాపారులు. ఇన్‌స్టాలో బాగా ప్రచారం చేసుకునేది బట్టల వ్యాపారం.. ఆ తర్వాత ఆభరణాలు. బట్టల విషయానికి వస్తే.. ఫలానా చోట రూ.125లకే బ్రాండెడ్ షర్ట్, రూ.1000కే మూడు షర్ట్స్ అంటూ రీల్స్ తెగ వైరల్ అవుతుంటాయి.పైగా వీటిల్లో చూపించే బట్టలు చూస్తే.. కొనకుండా ఉండటం కష్టం. రీల్స్ చూసి షాపు దగ్గరకి పరిగెత్తితే.. అసలు మోసం అప్పుడు వెలుగులోకి వస్తుంది. తాజాగా ఈ తరహా మోసం ఒకటి వెలుగులోకి వచ్చింది. రూ.2లకే షర్ట్ అంటూ ప్రచారం చేశారు. తీరా షాపు దగ్గరకి వెళ్తే.. పోలీసులు వచ్చి అక్కడి నుంచి తరిమేశారు. మరి ఇంతకు ఏం జరిగిందంటే.. ప్రస్తుతం చాలా మంది యువతను లక్ష్యంగా చేసుకుని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తమ వ్యాపారాలను ప్రమోట్ చేసుకుంటున్నారు. ఈక్రమంలో మెదక్ జిల్లాలోని నర్సాపూర్‌లో ఉన్న చేతన్ మేన్స్‌వేర్ బట్టల షాపు యజమాని కూడా ఇలానే ఇన్‌స్టా వేదికగా కేవలం 2 రూపాయలకే షర్ట్ అంటూ ప్రకటించారు. నేడు అనగా సోమవారం ఉదయం 11 గంటల నుంచి 11 గంటల 10 నిమిషాల వరకు మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని ప్రచారం చేసుకున్నాడు. 2 రూపాయలకే షర్ట్ అంటే జనాలు ఊరుకుంటారా.. షాప్ దగ్గరకు ఎగబడ్డారు.2 రూపాయలకే షర్ట్ వస్తుందనే ఆశతో చాలా మంది యువకులు సోమవారం ఉదయం చేతన్ షాపు వద్దకు చేరుకున్నారు. భారీగా యువకులు రావడంతో తోపులాట చోటు చేసుకుంది. ఇంత మంది యువకులను చూసి చేతన్ షాప్ ఓనర్ భయపడ్డాడు. షాప్ బంద్ చేసి.. అక్కడ నుంచి పరారయ్యాడు. కానీ యువకులు మాత్రం వారికి 2 రూపాయలకే షర్ట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అక్కడే ఉన్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు షాప్ వద్దకు వచ్చి యువకులను చెదరగొట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న నర్సాపూర్ పోలీసులు.. షాప్ ఓనర్ చేతన్ కోసం గాలిస్తున్నారు. ఇలాంటి ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని అంటున్నారు.

# బ్లాక్ డ్రెస్సులో అందాలతో మతిపోగొడుతున్న సందీప ధార్..





# విజయ దేవరకొండ, రాణా దగ్గుబాటి సహా నలుగురు టాలీవుడ్ ప్రముఖులకు ఈడీ సమన్లు


బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నలుగురు టాలీవుడ్ ప్రముఖ నటీనటులకు సమన్లు జారీ చేసింది. హీరో విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మిలకు సమన్లు పంపి.. విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఈ నెల 23న రానా దగ్గుబాటి, జులై 30న ప్రకాశ్ రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మిని విచారణకు హాజరుకావాలని సూచించింది. ఇదే కేసులో పేరున్న మిగతా వారికి సైతం దశలవారీగా సమన్లు జారీ చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ వ్యవహారంలో మొత్తం 29 మంది నటీనటులతో పాటు కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సలర్లపై ఈడీ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసి సమన్లు పంపింది. అక్రమ బెట్టింగ్‌పై పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్, విశాఖపట్నంలలో పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి విచారిస్తున్నది. ఈ బెట్టింగ్ యాప్‌లతో మనీలాండరింగ్, హవాలా లావాదేవీలు జరుగుతున్నట్లు ఆరోపణలు రావడంతో ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. అయినప్పటికీ.. గూగుల్, మెటా సంస్థలు ఇలాంటి యాప్‌లను తమ మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. ఈ టెక్ కంపెనీలు బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలకు స్లాట్లు కేటాయించడమే గాక, వెబ్‌సైట్ల లింక్‌లను కూడా అందుబాటులో ఉంచుతున్నాయని ఈడీ పేర్కొంది. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో నటీనటులు రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, నిధి అగర్వాల్, ప్రణీత, మంచు లక్ష్మి, శ్రీముఖి, శ్యామల పేర్లున్నాయి. యూట్యూబర్లు హర్షసాయి, బయ్యా సన్నీ యాదవ్, లోకల్ బాయ్ నాని యూట్యూబ్ ఛానెల్‌తో సహా అనేక మంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల పేర్లు ఈ కేసులో ఉన్నాయి. బెట్టింగ్ యాప్స్‌తో మనీలాండరింగ్‌తో పాటు హవాలా లావాదేవీలు జరుగుతున్నట్లుగా ఆరోపణల నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగింది. ఇదే కేసులో గూగుల్, మెటా సంస్థలకు నోటీసులు జారీ చేసింది. టెక్ కంపెనీలు బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలకు స్లాట్లు కేటాయించడం, వెబ్‌సైట్ల లింక్స్‌ను అందుబాటులో ఉంచుతున్నట్లుగా ఆరోపణలున్నాయి.

# సొంత తమ్ముడిలా చూసుకున్న తమన్

సిత్తరాల సిరపడు, దిమాక్ ఖరాబ్.. వంటి పాటలతో సెన్సేషన్ అయ్యాడు సింగర్ సాకేత్ ఎప్పుడూ చలాకీగా ఉంటూ, హుషారుగా పాటలు పాడే సాకేత్‌కు గతంలో పెద్ద యాక్సిడెంట్ జరిగింది. చావు అంచుల వరకు వెళ్లి వచ్చానంటూ ఆనాటి విషయాలు గుర్తు చేసుకున్నాడు. సింగర్ సాకేత్ మాట్లాడుతూ.. శ్రీరామనవమిరోజు భద్రాచలంలో ఓ షోకి వెళ్లినప్పుడు పట్టపగలే రోడ్డు యాక్సిడెంట్ జరిగింది. ఓ ఆయిల్ ట్యాంకర్ ఇండికేటర్ వేయకుండా సడన్‌గా టర్న్ తీసుకుంది. దాన్ని తప్పించుకోవడానికి మా కారుని కుడివైపు తిప్పాం. హమ్మయ్య అనుకునేలోపు ఎదురుగా మరో కారు వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో చెల్లి కాలు ఫ్రాక్చర్ అయింది, నా వెన్నెముకకు బలమైన గాయం తగిలింది. అక్కడ దగ్గర్లో ఆస్పత్రికి వెళ్తే నా కండీషన్ చూసి హైదరాబాద్ తీసుకెళ్లమన్నారు. పక్షవాతం కూడా రావొచ్చేమోనని చెప్పారు. సింగర్ శ్రీకృష్ణ అన్నకు ఫోన్ చేసి.. మా ఇద్దరికీ యాక్సిడెంట్ అయింది, రాలేము. వేరే సింగర్స్‌ను షోకి పంపించమన్నాను. ఆయన ఉన్నచోట ఉండక తన పక్కనే ఉన్న తమన్‌కు విషయం చెప్పాడు. వెంటనే అతడు తన కంపోజింగ్ మధ్యలో ఆపేసి ఆస్పత్రికి వచ్చారు. హాస్పిటల్‌లో తనే దగ్గరుండి అన్నీ చూసుకున్నారు. ఎటువంటి సమస్యా లేదన్న తర్వాత రాత్రి 10.30 గంటలకు వెళ్లిపోయారు. డిశ్చార్జ్ అయ్యాక కూడా వారంరోజులపాటు బెడ్‌పైనే ఉన్నాను. లేచి నిలబడలేకపోయాను. అప్పుడు నాకు పెద్ద హోటల్ నుంచి కొన్నిరోజులపాటు కిచిడీ తెప్పించారు. మనసు బాగోలేదని చెప్తే ఐదు నిమిషాల్లో గోవా టికెట్లు బుక్ చేశారు. వీల్‌చైర్‌లోనే గోవా వెళ్లాను. బీచ్ చూసుకుంటూ కొంత ప్రశాంతంగా గడిపాను. అందుకే తమన్ అంటే నాకు అభిమానం, ఇష్టం అని పేర్కొన్నాడు. ఇక బిగ్‌బాస్ తొమ్మిదో సీజన్‌లో ఎంట్రీ ఇస్తున్నావా? అన్న ప్రశ్నకు ఇలా స్పందించాడు. వెళ్లను అని చెప్పను, వెళ్తున్నా అని కూడా చెప్పను. ప్రస్తుతానికైతే బిగ్‌బాస్ 9వ సీజన్‌కు వెళ్లడం లేదు. కానీ, ఎప్పుడో ఒకసారి తప్పకుండా వెళ్తా.. కెరీర్‌లో ఇంకో అడుగు ముందుకు వేశాక బిగ్‌బాస్ గురించి ఆలోచిస్తాను అని సింగర్ సాకేత్ చెప్పుకొచ్చాడు.



# అందుకే నా పాత్రలు అంతగా నచ్చేశాయి



గత కొన్నేళ్లలో తీసుకుంటే సినిమాలు చాలావరకు తగ్గించేసిన సమంత.. ఓటీటీలపై పూర్తిగా దృష్టి పెట్టింది. పలు వెబ్ సిరీసుల్లో నటించింది. ఈ క్రమంలోనే తాజాగా అమెజాన్ ప్రైమ్ బ్రాండ్ క్యాంపెన్‌లో పాల్గొంది. తన ప్రయాణం అంతా రకరకాల భావోద్వేగాలతో నిండిందని చెప్పుకొచ్చింది. సమంత మాట్లాడుతూ.. ది ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్ హనీ బన్నీ తదితర సిరీసుల్లో తను పోషించిన పాత్రలని గుర్తు చేసుకుంది. ప్రతి పాత్ర ప్రేక్షకులు అనుభూతి చెందేలా, ఆ పాత్ర తాలూకు భావోద్వేగాలతో మమేకమయ్యేలా ఉంటాయని అందుకే అవి అంతగా వారికి చేరువ అయ్యాయని చెప్పింది. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న సామ్ సహనటుడు మనోజ్ బాజ్ పాయ్ కూడా ఆసక్తికర వ్యాఖ్యలుచేశాడు. ఫ్యామిలీ మ్యాన్‌లో తను పోషించిన పాత్రలోని భిన్న కోణాలు తనపై ఎంత ప్రభావం చూపించాయో మనోజ్ బాజ్ పాయ్ గుర్తుచేసుకున్నాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,